


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

అన్నమయ్య

శుక్రవారం | 29 ఆగష్టు 2025

పేజీలు 8




# ప్రజలకు మేలు జరగాలి

## -అవినీతిపరులకు కాదు

రాజంపేట, మేజర్ న్యూస్‌బీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలకు మేలు జరగాలి కానీ అవినీతిపరులకు కాదని, ఇన్నాళ్లు చేసిన తతంగం అంతా తనకు తెలుసని, ఇకపై అలాంటి పరిస్థితి ఉంటే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. గురువారం రాజంపేట పరిధిలోని బోయినపల్లి ప్రాంతంలో ఉపాధి హామీ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను అధికారులు ఘనంగా సన్మానించి, సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు మంచి జరగాలని, అలా కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని, అవకతవకలకు పాల్పడితే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అధికారులను హెచ్చరించారు. గత ప్రభుత్వంలో లాగా ఎలా పడితే అలా ఉపాధి హామీ పథకాన్ని పక్కదారి పట్టించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని, అవినీతికి ప్రోత్సహించే అధికారులకు కూడా ఇబ్బందులు తప్పవని ఆయన హెచ్చరించారు. పేద ప్రజలకు మంచి చేసేందుకు ప్రవేశపెట్టిన పథకాన్ని కొందరు పక్కదారి పట్టిస్తూ భారీగా లాభ పడుతున్నారని, అతి త్వరలోనే ఆ అవినీతిని అరికట్టి పేద ప్రజలకు

మిగతా 2లో

- ◆ ఉపాధి హామీలో జరుగుతున్న గోల్మాల్ అంతా తెలుసు,,,
- ◆ తీరు మార్చుకుంటే బాగుంటుంది,,
- ◆ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- ◆ అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదు
- ◆ ఉపాధి హామీతో పేద ప్రజలు లాభపడాలి
- ◆ గత ప్రభుత్వంలో మాదిరి దోచుకుంటామంటే కుదరదు
- ◆ అధికారులు కూడా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- ◆ రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు
- ◆ రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తిని సన్మానించిన పంచాయతీరాజ్ డి ఈ ఇంజనీరింగ్ అధికారులు, మరియు ఏ పి డి ఉపాధి హామీ సిబ్బంది.



# టిడిపిలోకి పాటూరు

-పసుపు కండువా కప్పుకున్న 650 కుటుంబాలు

-టిడిపి ఇన్చార్జ్ ముక్కా ఆధ్వర్యంలో చేరికలు

-చిట్వేలి మండలంలో వైకాపా నుండి టిడిపిలోకి వలసలు

-సాదరంగా స్వాగతించిన వైనం

-చిట్వేలి మండలంలో బలమైన నాయకుల చేరిక,,,

-మంచి నాయకునికి సాధర స్వాగతం పలికిన పంతగాని



**చిట్వేలి, మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వైసీపీ ను వీడి పాటూరు శ్రీనివాసులు రెడ్డి మరియు ముగ్గురు ఎంపీటీసీలు,ఇద్దరు సర్పంచులు వారితో పాటు 650 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. తటీడీపీ పార్టీఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి నేతృత్వంలో ఎన్నడూ లేనివిధంగా చిట్వేలు మండలంలో భారీగా 650 కుటుంబాలు పసుపు తీర్థం పుచ్చుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిట్వేలి మండల పరిధిలోని చిట్వేల్,

మిగతా 2లో



# రాజంపేట ఆర్టీసీలో రూ.65 లక్షలు మేసేసిన కుబేరులు

- పెట్రోల్ బంకు నిర్వహణలో వెలుగుచూసిన అవినీతి.
- గత సంవత్సరం డిసెంబర్ 7న ప్రారంభం
- రాజంపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు, సిబ్బందిపై కేసు నమోదు.

**రాజంపేట మేజర్ న్యూస్:** రాజంపేట ఆర్టీసీలో అణువణువునా అవినీతి రాజ్యమేలుతుంది. ఆర్టీసీ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి ఆర్టీసీ పెట్రోల్ బంకు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ నంద్యాలకు చెందిన ఏ చంద్రమోహన్ తో చేతులు కలిపి పెట్రోల్ బంకు లో రూ .65 లక్షలు నిధులలను అప్పనంగా స్వాహా చేశారు ఘటన ఆలస్యంగా గురువారం విలువలోకి వచ్చింది ఇక వివరాలు ఎలా ఉన్నాయి. దీనిపై రాయచోటి ఆర్టీసీ డి పి టి ఓ రాము విచారణ చేపట్టి రూ 65 లక్షలు నిధులు స్వాహా అయినట్లు నిర్ధారణ చేసుకొని అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కి ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఎండార్స్ మేరకు రాజంపేట పట్టణ సిఐ నాగార్జున డీపీటీవో ఫిర్యాదు మేరకు రాజంపేట ఆర్టీసీ పెట్రోల్ బంకు నిర్వహణ అధికారులుగా పని చేస్తున్న డిపో క్లర్కు పిఆర్ నాయుడు, అసిస్టెంట్ డిపో క్లర్క్ పిఎల్ నర్సారెడ్డి లతోపాటు పెట్రోల్ పెట్రోల్ బంకులో పనిచేసినటువంటి మరో కొంతమంది సిబ్బందిపై



## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



**రామాపురం, మేజర్‌న్యూస్:** చిత్తూరు కర్నూలు40వ జాతీయ రహదారి మండల పరిధిలోని ప్రేమాలయంసమీపంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని ముద్దనూరు మహేష్ (25) అనే యువకుడు అక్కడికక్కడే దుర్మరణం పాలైనట్టు పోలీసులు తెలిపారు పోలీసుల వివరాలు మేరకు మండలంలోని చిట్లూరు పంచాయతీ దళిత వాడకు చెందిన మహేష్ రాయచోటి లో పనిచేసుకుంటూ రాయచోటీలో నివాసం ఉంటున్నాడు వినాయక చవితి పండుగ సందర్భంగ్గా గ్రామంలో వినాయక విగ్రహం ఉంచడానికి కమిటీల సభ్యుడిగా సాయంత్రం ఊరికి వచ్చి వినాయక విగ్రహం నిలబెట్టడానికి ఏర్పాట్లు చూసుకొని తిరిగి టు వీలర్ లో రాయచోటికి వెళుతుండగా టోల్గేట్ దాటుకున్న తర్వాత ప్రేమాలయం వద్ద గుర్తుతెలియవాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందారు పోస్టుమార్టం నిమిత్తం మృదేహాన్ని లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు మృతునికి భార్య ఒక కుమార్తె తల్లిదండ్రులు అక్క ఉన్నారు మహేష్ మరణవార్త బుధవారం ఉదయం గ్రామంలో దావాలంగా వ్యాపించడంతో రాత్రి వరకు వినాయక విగ్రహం ఉత్సవాలు ఏర్పాటు చూసుకున్న వ్యక్తి ఉదయం మరణ వార్తతెలియడంతో బంధువులు స్నేహితులు గ్రామస్తులు శోఖ సముద్రంలో మునిగిపోయారు తల్లిదండ్రులను భార్యను ఓదార్చడం బంధువులు గ్రామస్తుల నుండి కావడం లేదు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన ఎస్.ఏ.కరీముల్లా



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఇటీవల పట్టణంలోని వైఎస్సా ర్సీపీ సీనియర్ నాయకుడు సీపీ సుబ్బిరెడ్డి సోదరుడు,సీపీ వేణుగోపాల్ రెడ్డి తనయుడి వివాహం ఘనంగా జరిగింది. గురువారం నూతన వధూ వరులను ఆశీర్వదిం చేందుకు మదనపల్లె పట్టణానికి మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో వైకాపా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా మాజీ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్.ఏ.కరీముల్లా మాట్లాడుతూ రాజకీయాలలో పెద్దిరెడ్డి కుటుంబానికి అత్యంత ప్రజాదరణ ఉందన్నారు.నిరంతరం ప్రజాశ్రేయస్సుకై పరితపించే నాయకుడు మాజీ మంత్రి పెద్దిరెడ్డి,ఎంపీ మిథున్ రెడ్డి అని కొనియాడారు.ఏపీ లిక్కర్ స్కాంలో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు.వైసీపీ శ్రేణులంతా ఎంపీ విడుదల కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్నారన్నారు.ఆ అల్లా,భగవంతుడి ఆశీస్సులతో త్వరలోనే ఎంపీ కడిగిన ముత్యంలా బయటకొస్తారని ధీమా వ్యక్తం చేశారు.మాజీ మంత్రి తనను ఆప్యాయంగా పలకరించారన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,మునిసిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,దండాల రవిచంద్రా రెడ్డి,మాజీ సైనికులు మల్లికార్జున రెడ్డి,దేవిరెడ్డి పద్మజా రెడ్డి,మంజుల తదితరులు పాల్గొన్నారు.

## చమర్తి జగన్ మోహన్ రాజుని మర్యాదపూర్వకంగా కలిసిన తెలుగు తమ్ముళ్లు



**రాజంపేట,మేజర్ న్యూస్:** గురువారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ని దృశ్యాలువా కప్పి గురప్పగారిపల్లె కు చెందిన సీనియర్ నాయకులు పందేటి హరిప్రసాద్ రాజు. శేషం రాజు. రామరాజు. ప్రసాద్ రాజు. జయచంద్ర రాజు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో రాజంపేటలో టిడిపి జెండా ఎగరవేసేందుకు కృషి చేస్తామని, అలాగే పార్టీ పటిష్టతకు జగన్ రాజు నాయకత్వంలో ముందుకు వెళ్తామని వారు తెలియజేశారు.

## ప్రజలపై రూ. 12,771 కోట్ల విద్యుత్ భారం ఆపాలి

**కేవి పల్లి మేజర్ న్యూస్:** ప్రజలపై రూ. 12,771 కోట్ల విద్యుత్ భారం ఆపాలని విద్యుత్ చార్జీలు పెంచబోమని మోసం చేసిన కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని నాటి బషీర్ బాగ్ విద్యుత్ ఉద్యమం పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంగిరి.సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ తెలిపారు.

# ప్రజలకు మేలు జరగాలి అవినీతిపరులకు కాదు





**(మొదటి పేజీ తరువాయి)**మంచి చేసేలా చర్యలు ఉంటాయని ఆయన తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్రతి ప్రభుత్వ పథకాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా అమలు చేయాలని, అలా అమలు చేసే అధికారులకు తాము అండగా ఉంటామని, అలా కాకుండా అవకతవకలకు పాల్పడితే మాత్రం పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన తెలియజేశారు. గ్రామాలలో అభివృద్ధిపై దృష్టి సారించాలని, ఉపాధి హామీ ద్వారా గ్రామాలలో చేపట్టే పనులు ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని, కేవలం పని పెట్టాలని ఎక్కడపడితే అక్కడ పెట్టి ఉపయోగం లేని పనులు చేయడం వల్ల అటు డబ్బు ఇటు సమయం వృధా అవుతుందని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా 2014 సంవత్సరం నుండి 2019 వరకు ఉపాధి హామీలో జరిగిన కొన్ని పనులకు 2019 వైసీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ పనులను ఆన్లైన్లో నుంచి తీసివేయడం ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం జరిగినదనీ, అలాంటిది 2024 కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అవి తిరిగి బిల్లులు చెల్లించాలని మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించడం అంటే రాష్ట్ర అభివృద్ధిపై, ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అధికారులు గుర్తించాలని, ఇప్పటికైనా ఉపాధి హామీలో జరిగే ప్రతి పని ప్రజలకు ఉపయోగపడాలని, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా, ప్రజల అవసరాలకు పనికి వచ్చేలా చర్యలు చేపట్టాలని, పై స్థాయి అధికారుల నుండి క్రింది స్థాయి ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లతో సహా ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ డి ప్రతాప్, పంచాయతీరాజ్ డిఇ శ్రీనివాసులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఏపీవో లు, ఉపాధి హామీ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొనడం జరిగినది.

## టిడిపిలోకి పాటూరు



**(మొదటి పేజీ తరువాయి)** కేఎస్ అగ్రహారం,తుమ్మకొండ, కే .కందులవారిపల్లి మరియు పలు గ్రామలలో పలువురు నాయకులు కార్యకర్తలు సైకిల్ ఎక్కారు. ఈ చేరికలతో చిట్వేల్ మండలం లో టీడీపీ బలపడుతోంది. గురువారం కే ఎస్ అగ్రహారం లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వైసీపీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు టీడీపీలో చేరడం, చేరిన వారంతా వైకాపాలో బలమైన వ్యక్తులు కావడంతో చిట్వేలు మండలంలో రాబోయే ఎన్నికల్లో టిడిపికి బలం పెరిగిందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.గురువారం జరిగిన కార్యక్రమంలో పాటూరు శ్రీనివాసులు రెడ్డి తో పాటు చిట్వేల్ ఎంపీటీసీ బండారు గుండయ్య , కే ఎస్ అగ్రహారం ఎంపీటీసీ మొట్టయ్యగారి సుబ్రహ్మణ్యం రెడ్డి , కంప సముద్రం ఎంపీటీసీ తుంగ కోటేశ్వర్ నాయుడు , కే ఎస్ అగ్రహారం సర్పంచి చేతిపట్టు ప్రసాద్ రెడ్డి గ, తుమ్మకొండ సర్పంచ్ పులిగంటి రెడ్డియ్య ,కస్తూరి ఓబయ్య నాయుడు , చింత సత్యానంద రెడ్డి , నాగిరెడ్డి గిరిధర్ రెడ్డి , నాగిరెడ్డి కరుణాకర్ రెడ్డి ,నాగిరెడ్డి చెంగల్ రెడ్డి ,క్రిష్ణయ్య , రమణాయాదవ్, మరియు భారీగా కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.వీరితో పాటుగా కేఎస్ అగ్రహారం నుండి 300 కుటుంబాలు , కే .కందలవారిపల్లి నుండి 50 కుటుంబాలు, చిట్వేల్ నుంచి 100 కుటుంబాలు మరియు తుమ్మకొండ నుంచి 200 కుటుంబాలు పసుపు తీర్థం పుచ్చుకున్నాయి. టిడిపి బలోపేతమే లక్ష్యంగా రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అవినీతి లేని మంచి నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని, ఎవరొచ్చినా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు.

**పాటూరు చేరిక టిడిపికి బలం**

చిట్వేలి మండలానికి చెందిన పాటూరు శ్రీనివాసులు రెడ్డి వైసీపీని వీడి టిడిపిలో చేరడం పట్ల రాష్ట్ర టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం చిట్వేలు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన చేరికల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పాటూరు శ్రీనివాసరెడ్డి లాంటి మంచి నాయకుడు తెలుగుదేశం పార్టీలో చేరడం శుభ పరిణామం అని, ఆయన ఏ పార్టీలో ఉన్న చాలా మంచి వ్యక్తి అని, అలాంటి మంచి వ్యక్తులు తెలుగుదేశం పార్టీలో చేరడం పార్టీకి బలం చేకోరుతుందని, కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలనకు ఆకర్షితులై మంచి పరిపాలన కు మద్దతు పలికే మంచి నాయకులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ స్వాగతం పలుకుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమం లొ జయప్రకాశ్ ,మరియు పలు ముఖ్య నాయుకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజంపేట ఆర్టీసీలో రూ.65 లక్షలు మేసేసిన కుబేరులు

**(మొదటి పేజీ తరువాయి)**మంగళవారం కేసు నమోదు చేశారు. రాజంపేట ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఉన్న స్థలాన్ని ఐఓసీఎల్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికి లీజుకు ఇచ్చారు. వారు. లేదు అగ్రిమెంట్ చేసుకుని పెట్రోల్ బంకు ఏర్పాటు చేసి రెంటు కూడా చెల్లిస్తున్నారు. పెట్రోల్ బంకు నిర్వహణ కోసం ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న డిపో క్లర్క్ పి రాజశేఖర్ నాయుడుని నియమించారు. అదేవిధంగా పెట్రోల్ బంక్ నిర్వహణ వచ్చిన వాహనాలకు పెట్రోలు నింపేందుకు నంద్యాల కు చెందిన ఏ చంద్రమోహన్ అనే వ్యక్తికి కాంట్రాక్టు ఇచ్చారు. చంద్రమోహన్ ఆర్టీసీ అధికారులతో కుమ్మక్కై స్థానికంగా ఉన్నటువంటి అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో చదువుతున్నటువంటి తొమ్మిది మంది ఇంజనీరింగ్ విద్యార్థులను మరో 20 మంది స్థానికంగా ఉన్న వారిని సిబ్బందిగా నియమించుకుని పెట్రోల్ బంకు నిర్వహణ చేపట్టారు. ఈ నిర్వహణ లో భాగంగా ప్రతిరోజు జమా ఖర్చులను చూసుకోకుండా పెట్రోల్ బంక్ నిర్వహణలో లెక్కలు తేడా వస్తున్నప్పటికీ గుట్టు చప్పుడు కాకుండా అధికారులకు ఎవరికి తెలియకుండా జాగ్రత్తపడి రికార్డులను మెయింటైన్ చేసుకుంటూ వస్తూ 6 నెలలపాటు అప్పనంగా 25 లక్షల రూపాయలను స్వాహా చేశారు. రాజంపేట ఆర్టీసీ ప్రాంగణంలో ఉన్నటువంటి పెట్రోల్ బంకు రాజంపేట పట్టణంలోని ఎస్బిఐ బ్యాంక్లో ప్రత్యేక అకౌంట్ ఉంది. అకౌంట్ కు ప్రతిరోజు పెట్రోల్ బంక్ లో వచ్చిన నగదును ఏ రోజుకు ఆరోజు విజిలెన్స్ ద్వారా ప్రతిరోజు ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న శోభ అనే అధికారిని వద్దకు హ్యాండెవర్ చేస్తారు. ఆమె మరుసటి రోజు ఆ మొత్తాన్ని బ్యాంకులో జమ చేస్తారు. పెట్రోల్ బంకు నిర్వహణకు పెట్రోల్ డీజిల్ స్టాకు ఇండెంట్ కావాలంటే ఆర్టీసీ డిఎం రాయచోటి ఏవో లోకనాథ్కు ఇండెంట్ పంపిస్తారు. ఆయన ఇండెంట్ ప్రకారం పండును రిలీజ్ చేస్తే ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో ఐఓసీఎల్ కంపెనీకి పంపించి స్టాక్ తెప్పించుకొని ఇక్కడ ఆర్టీసీ బస్టాండ్ పెట్రోల్ బంక్ లో వ్యాపారం చేస్తారు. అయితే పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ విద్యార్థులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండటంతో వారు పెట్రోల్ బంక్ లో నిర్వహిస్తున్న స్కానర్లను మార్చడంతో పాటు ఫోన్ పే గూగుల్ పే డిజిటల్ పేమెంట్ లను పకడ్బందీగా రిజిస్టర్లో నమోదు చేసి లెక్కలు సరిపోయే విధంగా చూపించి అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు వస్తున్నాయి. ఒకరోజు కాదు రెండు రోజులు కాదు తొమ్మిది నెలల పాటు పెట్రోల్ బంకులో ఎంత అవినీతి జరుగుతున్నప్పటికీ ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడం చూస్తుంటే ఈ నిధుల స్వాహాలో వారి పాత్ర కూడా ఉందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రతిరోజు ఉదయం 6 గంటలకే పెట్రోల్ బంక్ లో డిప్ డెన్సిటీ క్వాలిటీ రీడింగ్ చెక్ చేసుకోవాలి. ఈ సమయంలో పెట్రోల్ బంక్ లో ఎంత స్టాక్ ఉంది ఎంత డీజిల్ పెట్రోల్ తక్కువ ఉందని తేలుతుంది. అలా తేలినప్పటికీ వీరు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తూ 65 లక్షలు నిధులను స్వాహా చేశారంటే ఇక రాజంపేట ఆర్టీసీలో వివిధ రంగాలలో ఎంత అవినీతి జరిగిందో స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు అని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు.



## వాడవాడల కొలువుదీరిన గణనాథుడు

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాలలో వాడవాడలా గణ నాథుడు కొలువుదిరాడు. బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామాలలో విగ్రహాల ని ఏర్పాటు చేసి పూజలు అభిషేకాలు నిర్వహించారు. వినాయక ప్రతిమల వద్ద విద్యుత్ దీపాలంకరణలో ముస్తాబు చేసి లౌడ్ స్పీకర్లను ఏర్పాటు చేశారు. ఉదయం నుండి భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.

## పోలు నారాయణమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొన్న గుట్ట బాబు

**సంబేపల్లి మేజర్ న్యూస్ :**



సంబేపల్లి కస్పాకు చెందిన పోలు సిద్దయ్య నాయుడు పోలు సురేంద్ర నాయుడు తల్లి నారాయణమ్మ దశదిన కార్యక్రమం లో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ %డ% కోడూరు అబ్జర్వర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (గుట్ట బాబు) నారాయణమ్మ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో గోళ్ళ కృష్ణమ నాయుడు, మోటకట్ల వెంకటరమణ నాయుడు, టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాజంపేట కమిటీ సభ్యులు గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు, కనిశెట్టి రవికుమార్ నాయుడు, మద్దెల చెరువు పాలెం అమరేంద్ర నాయుడు, మద్దే వేణుగోపాల్ నాయుడు, గొందిపల్లి శివకుమార్ నాయుడు, మట్లి చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 31న "నెల నెలా సీమ సాహిత్యం"లో గంగనపల్లి వెంకటరమణ ప్రసంగం



**నందలూరు,మేజర్ న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని కడప నగరం ఎర్రముక్కపల్లిలో గల సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఈనెల 31న నిర్వహించే నెలనెలా సీమ సాహిత్యం కార్యక్రమంలో మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ ప్రసంగించనున్నారు.
గ్రంథాలయంలో నెలనెలా నిర్వహించే ఈ కార్యక్రమంలో 146వ సదస్సును ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగనుంది. ఇందులో 'శుభ్రజ్యోత్స్న (యద్దల గంగయ్య) జీవితం – సాహిత్యం' అనే అంశంపై తాను ప్రసంగించనున్నానని గంగనపల్లి వెంకటరమణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సాహితీ ప్రియులు, భాషాభిమానులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## మాధవరం-1లో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



**సిద్ధవటం మేజర్ న్యూస్:** వినాయక చవితి పండుగను పురస్కరించుకొని సిద్ధవటం మండలం మాధవరం-1లోని శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి ఆలయంలో గురువారం గణేష్ యోజన సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గులు పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.గెలుపొందిన విజేతలకు ఉప్పరపల్లి గ్రామానికి చెందిన %ూ=దీ% హ్యాండ్లూమ్స్ సౌజన్యంతో ప్రథమ,ద్వితీయ,తృతీయ, కన్సల్టేషన్ బహుమతులను కమిటీ సభ్యులు అందజేశారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని ప్రజలు వినాయక చవితి



వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లోని ప్రజలు ఆయా గ్రామాల్లో వినాయక బొమ్మలు నెలకొల్పి వినాయక ప్రతిమలకు ప్రత్యేక పూజలు చేశారు.గత రెండేళ్లుగా కరోనా కారణంగా పండగ బోసిపోయి సంగతి విదితమే.అయితే ఈ ఏడాది వినాయక విగ్రహాల ధరలు పెరిగిన ప్రతి గ్రామంలోనూ వినాయక విగ్రహం ఏర్పాటు చేసి వివిధ రకాల పూలతో అలంకరణ చేశారు.మరియు సెట్టింగ్ లైట్లతో మండపాన్ని మెరుగులు రుద్దారు.వినాయకుని మండపాల వద్ద రాత్రి వేళల్లో చిన్న,పెద్ద తేడా లేకుండా భజన కార్యక్రమాలు చేపట్టి సందడి చేశారు.గ్రామాల్లో విగ్రహాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై నరసింహుడు తన సిబ్బందితో పర్యవేక్షించారు.



# అభివృద్ధి కోసమే పార్టీ మారిన పాటూరు శ్రీనివాసుల రెడ్డి



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** చిట్వేల్ మండలం కే ఎస్ అగ్రహారం లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో వైసీపీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు టీడీపీలో చేరారు. రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సారథ్యంలో,పాటూరు శ్రీనివాసుల రెడ్డి తో పాటు ఆయన ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమంలో లిచిట్వేల్ ఎంపీటీసీ బండారు గుండయ్య, కేఎస్ అగ్రహారం ఎంపీటీసీ మొట్టయ్య, సుబ్రహ్మణ్యం రెడ్డి, కంప సముద్రం ఎంపీటీసీ తుంగ కోటేశ్వర్ నాయుడు, కే ఎస్ అగ్రహారం సర్పంచి చేతిపట్టు ప్రసాద్ రెడ్డి , తుమ్మకొండ సర్పంచ్ పులిగంటి రెడ్డియ్య ,కస్తూరి ఓబయ్య నాయుడు , మరియు చింత సత్యానంద రెడ్డి , నాగిరెడ్డి గిరిధర్ రెడ్డి , నాగిరెడ్డి కరుణాకర్ రెడ్డి ,నాగిరెడ్డి చెంగల్ రెడ్డి ,క్రిష్ణయ్య , రమణాయాదవ్ పలువురులి టిడిపి తీర్థం లిముక్కా రూపానంద రెడ్డి సారథ్యంలో సైకిల్ కు జై అన్న చిట్వేల్, కే ఎస్ అగ్రహారం,తుమ్మకొండ, కె కందులవారిపల్లి మరియు పలు గ్రామలు వైసీపీ కి బై సైకిల్ జై అంటున్న చిట్వేల్ మండలం నేతలు ప్రభుత్వం మీద ముక్కా రూపానంద రెడ్డి పై నమ్మకంతో సైకిల్ కి జై అన్న చిట్వేల్ మండలం లోని ఎంపీటీసీలు మరియు సర్పంచులు నుండి పసుపు తీర్థం పుచ్చుకున్నారు. ఈ భారీ చేరికలు ప్రజల్లో కూటమి పట్ల పెరుగుతున్న నమ్మకానికి ప్రతీకగా అందరూ భావిస్తున్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతలకు ముక్కా రూపానంద రెడ్డి పసుపు కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజల అభిమానం, అభివృద్ధి పట్ల అంకితభావం, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం పురోగమిస్తుందనే నమ్మకంతో నేతలు టీడీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు. అలాగే గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల మరుగున పడిపోయిన పలు ప్రాజెక్టులు మరియు రోడ్లు త్వరలోనే అవి కుడా పూర్తవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు నరసింహ ప్రసాద్, జయప్రకాష్, పాములపాటి ప్రసాద్ నాయుడు, ఎంపీపీ వెంకటేశ్వరరాజు, హేమరాజ్, నవీన్, బొక్కసం చలపతి , గొట్టుమాను కోన నీటి సంఘం అధ్యక్షుడు బుర్ర సుబ్రమణ్యం యాదవ్ మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను తనిఖీచేసిన విద్యుత్ అధికారి



**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక స్వామి మండపాలను సుండుపల్లి మండల విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఈ రమేష్ బాబు తెలియజేస్తూ వినాయక మండపాల పోలీస్ శాఖ, విద్యుత్ శాఖల వారి అనుమతి కోసం 182 ఆన్లైన్ నందు నమోదు చేసుకున్నారు. సుండుపల్లి మండలం నమోదు చేసుకున్న మండపాలను తనిఖీ నిమిత్తం పరిశీలించడం జరిగిందని వినాయక స్వామి మండపాలు దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా చూసుకోవాలని అలాగే ఎలాంటి సంఘటనలు ఏర్పడిన తక్షణమే విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. అలాగే మండపాలకు దగ్గర ప్రభుత్వం నిర్ణయించిన ఉచిత విద్యుత్ కొరకు మీటర్లను అమరచడం జరుగుతుందని ఆ మీటల్లో రీడింగ్ వచ్చిన రీడింగ్ ను బట్టి ప్రభుత్వమే బిల్లును చెల్లిస్తుందని వినాయక ఉత్సవ కమిటీ ల వారికి తెలియజేశారు.

## విద్యుత్ శాఖ విధి నిర్వహణలో పనితీరు భేష్

**-డిఈ గంగాధరం**

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** గత స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తంబళ్లపల్లె విద్యుత్ శాఖ సెక్షన్లో ఉద్యోగుల పనితీరుపై అవార్డుల రావడం ప్రశంసనీయమని డిఈ గంగాధరం కొనియాడారు. గురువారం ఆయన గణేష్ యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో అన్నదానం చేపట్టారు. తంబళ్లపల్లెలో విద్యుత్ సబ్ స్టేషన్ తనిఖీ చేసి విద్యుత్ సరఫరాపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం సిబ్బంది అప్రమత్తంగా ఉండి విద్యుత్ లైన్లో సమస్యలు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ఆయన వెంట ఏడి గోవిందరెడ్డి, ఏఈ సురేంద్ర, సబ్ ఇంజనీర్ శేషు బాబు, లైన్ ఇన్స్పెక్టర్లు భాస్కర్, నాగరాజు, లైన్మెన్లు శంకర, అప్పి రెడ్డి, నాగేంద్ర, ఇంతియాజ్, రియాజ్, గణేష్ యూత్ వెంకటేష్, భాస్కర్, సభ్యులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com

శుక్రవారం
29 ఆగస్టు 2025

# ఊటుకూరులో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట మండలం ఊటుకూరు గ్రామపంచాయతీ ఊటుకూరు గ్రామంలో వినాయక చవితి వేడుకలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో భాగంగా ఊటుకూరులోని ఏపీజీబీ బ్యాంకు వీధిలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక మండ˘పాన్ని ఏర్పాటు చేసి అందులో మట్టితో తయారుచేసిన వినాయకుని ప్రతిమను ఉంచి శాస్త్రక్తంగా పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు గ్రామం లోని మహిళలు



పిల్లలు పెద్దలు అందరూ వచ్చి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రతి ఏడు ఈ వినాయక చవితి మహోత్సవాన్ని అందరూ కలిసికట్టుగా ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహించుకుంటూ ఉంటారు చిన్న పెద్ద ముసలి ముతకన్న తారతమైన లేకుండా ప్రతి ఒక్కరు ఈ వినాయక చవితి కార్యక్రమం లో పాల్గొని వినాయక స్వామి ఉత్సవాలను శాస్త్రవేత్తంగా నిర్వహించుకుంటూ ఉంటారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు భక్తులు పాల్గొన్నారు.





# నిత్యపూజలు అందుకుంటున్న పోకనాటి వీధి వినాయకుడు

### – ప్రతిరోజు భక్తులకు అన్నదానం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** పట్టణంలోని పోకనాటి వీధి,శ్రీరామస్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడు నిత్య పూజలు అందుకుంటున్నాడు.వినాయకుడి అద్భుత రీతిలో భక్తులకు దర్శనమిస్తున్నాడు.ఈ సందర్భంగాగురువారంపోకనాటివీధి వాసులు మాట్లాడుతూ ఈసారి నాలుగు రోజులు పాటు వినాయక విగ్రహాన్ని ఉంచడడంతో పాటు ప్రతిరోజు భక్తులకు అన్నదానం నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఐదవ రోజుఆదివారంనిమజ్జనా న్ని కేరళ సాంస్కృతి కార్యక్రమాలుకోలాటాలుబొమ్మలాట కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కావున పట్టణ ప్రజలు స్వామివారినిదర్శించుకుని తీర్థప్ర సాదాలు స్వీకరించాలని వారు పిలుపునిచ్చారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగ

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మండల ప్రజలు భక్తిశ్రద్ధల నడుమ వినాయక చవితి పండుగను జరుపుకున్నారు.బి.కొత్తకోట పట్టణానికి చెందిన గుంతూరు వెంకటరమణారెడ్డి,గుంతూరు రామంజి రెడ్డి కుటుంబ సభ్యులు బుధవారం వినాయక చవితి పండుగ అంగరంగ వైభవంగా జరుపు కున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు పర్వదినాలు నిదర్శనమన్నారు. భిన్నత్వం ఏకత్వమే భారతీయుల గొప్పతనమన్నారు.ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు.అదేవిధంగా నిమజ్జనం సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.



# డీఎస్సీ ఫలితాలలో సత్తాచాటిన భార్యాభర్తలు

### – ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన మధుకర్ రెడ్డి,సునీత

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** డీఎస్సీ-2025 ఫలితాల్లో తంబళ్లపల్లి నియోజకవర్గం, పెద్దతిప్ప సముద్రం మండలం,పులికల్లు పంచాయతీ,బొంతలవారిపల్లి కి చెందిన భార్యాభర్తలు సత్తా చాటారు.బొంతల మధుకర్ రెడ్డి స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్) జోన్ - 4లో 9వ ర్యాంకు,పీజీటీ (మ్యాథ్స్) 20వ ర్యాంకు సాధించాడు.అదేవిధంగా ఆయన సతీమణి సునీత స్కూల్ అసిస్టెంట్ (సోషియల్ స్టడీస్) జోన్ - 4లో 16వ ర్యాంకు,ఎస్జీటీలో 267వ ర్యాంకు సాధించి సత్తాచా టారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా ఎంపికైన మధుకర్ రెడ్డి,సునీతలు మాట్లాడుతూ ఒక ప్రణాళిక బద్ధంగా చదివి డీఎస్సీలో విజయం సాధించడం జరిగిందన్నారు.తమ విజయం వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం,స్నేహితుల సహకారం ఎంతో ఉందన్నారు. క్రమ శిక్షణ, పట్టుదలతో



చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధించవచ్చునన్నారు.నిరుద్యోగ అభ్యర్థులు నిరుత్సాహపడకుండా ప్రణాళికతో పోటీపరీక్షలకు సిద్ధం కావాలని వారు సూచించారు. భార్యాభర్తలు ఉపాధ్యాయ ఉద్యోగాలకు సాధించడం పట్ల బొంతలవారిపల్లి ప్రజలు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పలువురు హర్షం వ్యక్తం చేశారు.అత్యుత్తమ విద్యాబోధన చేసి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని వారు ఆకాంక్షించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి

### – హాజరైన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం, సిద్దమ్మ లేఅవుట్ నందు నివాసముంటున్న వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు సీపీ సుబ్బారెడ్డి,సోదరుడు సీపీ వేణుగోపాల్ రెడ్డి కుమారుడు గౌతమ్ రెడ్డి,లీలవాసంతిల వివాహం ఇటీవల అంగరంగ వైభవంగా జరిగింది.ఈ నేపథ్యంలో గురువారం మాజీ మంత్రి, పుంగనూరు శాసనసభ్యులు,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మదనపల్లెలోని సిపి వేణుగోపాల్ రెడ్డి నివాసానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ వివాహం రోజున హాజరు కాలేకపోవడంతో నేడు నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. సిపిసుబ్బారెడ్డి,సిపివేణుగోపాల్‌రెడ్డిలు వైఎస్ఆర్సిపిలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని,పార్టీ బలోపేతానికి నిర్విరామ కృషి చేస్తున్నారని కొనియాడారు.అనంతరం సిపి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తన కుమారుడు కోడలిని ఆశీర్వదించడానికి విచ్చేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు.కార్యకర్తలు, నాయకులశ్రేయస్సుకోసంపెద్దిరెడ్డికుటుంబంఎల్లవేళలా ముందుంటుం



దన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి,చైర్ పర్సన్ వి.మనుజా రెడ్డి,వైసీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా,వైస్ ఛైర్మన్ జింకా చలపతి,గౌరీశంకర్ రెడ్డి,దండాల రవిచంద్రా రెడ్డి,ఎన్.మస్తాన్ ఖాన్,ఉదయ్ కుమార్,ఆర్.ఐ రమణా రెడ్డి,హరినాథ్ రెడ్డి,విశ్వనాథ్ రెడ్డి,రవికుమార్‌రెడ్డి,యూనస్,ప్రసాద్ బాబు,సదాశివరెడ్డి పాల్గొన్నారు.

# లంబోదరుడి కృపాకటాక్షాలతో ప్రతిఇంట ఆనందం వెల్లివిరియాలి

### – విశ్రాంత డిఎస్పి సుకుమార్ బాబు ఆకాంక్ష

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** గణేశుడి కృపాకటాక్షాలతో ప్రతిఇంట ఆనందం వెల్లివిరియాలని విశ్రాంత డిఎస్పి,తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు సుకుమార్ బాబు ఆకాంక్షించారు.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పుంగనూరు పట్టణంలో ఏర్పాటు చేసిన పలు గణేశుడి ప్రతిమల వద్ద గురువారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ మనం ఏదైనా పనిని ప్రారంభించే ముందు ఆదిదేవుడైన వినాయక స్వామిని పూజిస్తే అన్ని విఘ్నాలు తొలగిపోతాయనిపురాణాలునుండివస్తున్న ఆనవాయితీ అన్నారు.హిందువుల ముఖ్యమైన పర్వదినాలలో వినాయక చవితి ఒకటన్నారు.ప్రతి ఏడాదిగణేష్ఉత్సవాలనుపుంగనూరు పట్టణంలో ఎంతో ఘనంగా నిర్వహించుకుం టారని,



ఈ ఏడాది ఉత్సవాలను బ్రహ్మాండంగా నిర్వహించేందు ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లుచేశారనితెలిపారు.ఇకపోతే నిమజ్జనసమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని,తద్వారాగణేష్ఉత్సవాలనుదిగ్వి జయంగాముగించాలని ఆయన పిలుపునిచ్చారు.

# రాజంపేట జిల్లా కేంద్రానికి అన్నమాచార్య మద్దతు

**రాజంపేట ,మేజర్ న్యూస్ :** రాజంపేటను జిల్లా ప్రధాన కేంద్రంగా ప్రకటించాలనే ప్రతిపాదనను అన్నమాచార్య యూనివర్సిటీ హర్షంగా స్వాగతిస్తోంది. ఈ నిర్ణయం అమలు కావడం ద్వారా రాజంపేట ప్రజల ఎన్నో దశాబ్దాల కల నెరవేరుతుంది. మా విశ్వవిద్యాలయం ఈ ప్రక్రియకు ఎప్పుడూ వ్యతిరేకంగా లేనిది, ఎల్లప్పుడూ అభివృద్ధి పట్ల సానుకూల దృక్పథంతోనే ముందడుగు వేసింది.మునుపటి ప్రభుత్వ కాలంలోనే, 2022 ఫిబ్రవరి 8న, అన్నమాచార్య యూనివర్సిటీ యాజమాన్యం జిల్లా కలెక్టర్‌కి అధికారికంగా వినతి పత్రం సమర్పించింది. ఇది రాజంపేట జిల్లా స్థాపనకు మా సహకారం మరియు మద్దతుకు స్పష్టమైన సాక్ష్యంగా నిలుస్తుంది. ఇప్పుడు కొత్త జిల్లాల రూపకల్పనలో రాజంపేటకు ప్రధాన కేంద్రం దక్కడం విశ్వవిద్యాలయానికి గర్వకారణం. ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష నెరవేరాలనే ఆశతో మేము సంతోషం వ్యక్తం చేస్తున్నాము.అన్నమాచార్య యూనివర్సిటీ ఎల్లప్పుడూ విద్యా ప్రగతి, పరిశోధన, సామాజిక బాధ్యతలతో పాటు



ప్రాంతీయ అభివృద్ధి పట్ల కట్టుబడి ఉంది. రాజంపేట జిల్లా ప్రధాన కార్యాలయంగా అవతరించాలనే ఆశయం ఈ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం కలిగించే చారిత్రాత్మక అవకాశమని భావిస్తున్నాము. విశ్వవిద్యాలయం తరఫున, రాజంపేట జిల్లా స్థాపన ప్రయత్నాలకు మా సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని, భవిష్యత్తులో కూడా విద్యా, సామాజిక, ఆర్థిక రంగాలలో కలిసి ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టంగా తెలియజేస్తున్నామన్నారు.

# వినాయక చవితి పండుగ మేరకు గ్రామాలకు హాజరైన వైస్ఎంపిపి ధ్వజారెడ్డి



**రైల్వేకోడూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో వినాయక చవితి పండుగ సందర్భంగా పలు గ్రామాల్లో బుధవారం ఉప్పరపల్లి లో ఏర్పటు చేసిన వినాయక స్వామి విగ్రహం వద్ద గ్రామస్థులతో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి నిర్వహించారు. వైసీపి నాయకులు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డికీ గ్రామ గ్రామాన ఆనందోత్సాహాలతో ఘనంగా స్వాగతం పలికుతూ శాలువాలతోసత్కరించారు. అదే విధంగా పండుగ సందర్భంగా సాయంత్రం రాఘవరాజు పురం కాపుపల్లి గ్రామస్తులు కూడా ఆహ్వానం మేరకు ఏర్పటు చేసిన శ్రీ వినాయక స్వామి విగ్రహం వద్ద గ్రామస్థులుతో కలిసి స్వామి వారిని దర్శించుకునెని అనంతరం అలాగే ఉర్లగడపోడు గ్రామపంచాయతీ వైసీపీ దళిత నాయకులు దమ్ము రఘు, గ్రామస్తులు ఆహ్వానం కొరకు గ్రామంలో ఏర్పటు చేసిన వినాయక స్వామి విగ్రహం వద్దకు చేరుకుని గ్రామస్థులుతో కలిసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి మూడు చోట్ల గణనాథుడికి



పూజలు చేసారు. ఈ కార్యక్రమాలలో ఉప్పరపల్లి సర్పంచ్ ఆనాల చెంగల్ రెడ్డి , కృష్ణారెడ్డి , రమణా రెడ్డి,డివి రమణ, కోడూరు ప్రసాద్,సర్పంచ్ ఆర్ వి రమణ , బత్తల సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులురెడ్డి, అనీల్ రెడ్డి, ఉర్ల గడ్డ పోడు సర్పంచ్ చంగల్ రెడ్డి మూడు చోట్ల గ్రామస్తులు, అభిమానులు కార్యకర్తలుతో కలిసి పూజలను నిర్వహించారు.

# కామలస్ క్రిమిసంహారక మందును బేయర్ ఆవిష్కరించింది

**కడప మేజర్‌న్యూస్ :** వ్యవసాయం ఆరోగ్య సంరక్షణ రంగాలలో అంతర్జాతీయ స్థాయిలో పనిచేస్తున్న బేయర్ కంపెనీ, భారతీయ ఉద్యానవన రైతుల కోసం కొత్త క్రిమిసంహారక మందు 'కామలస్'ను ఆవిష్కరించింది. ఆకు, కాయ తొలిచే మరియు రసం పీల్చే కీటకాలను సమర్థవంతంగా అరికట్టేందుకు ఈ మందు ఉపయోగపడుతుందని కంపెనీ ప్రకటించింది. ఆగస్టు 2025 నుంచి పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల లో ఈ ఉత్పత్తి రైతులకు అందుబాటులో ఉంటుంది. చిన్నకారు రైతులు తరచూ కీటకాల ముట్టడితో ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో, 'కామలస్' ద్వంద్వ తరహా చర్య ద్వారా మొక్కను లోపల, బయట రెండింటి నుంచీ రక్షిస్తుందని బేయర్ తెలిపింది. పంటలపై పదే పదే స్ప్రే చేయాల్సిన అవసరాన్ని తగ్గించే ఈ ఉత్పత్తి, రైతుల ఖర్చు, శ్రమ, సమయాన్ని ఆదా చేస్తుందని వెల్లడించింది. టమోటా, వంకాయ, మిరపకాయ, క్యాబేజీ, బెండకాయ వంటి పంటలపై ప్రత్యేకించి ఉపయోగకమని సంస్థ తెలిపింది. భారతదేశం, బంగ్లాదేశ్, శ్రీలంక బేయర్ క్రాప్ సైన్స్ క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు మాట్లాడుతూ "భారతదేశ పోషక భద్రతకు కూరగాయల పంటలు కీలకం. కొత్త పరిష్కారాల ద్వారా రైతుల ఆదాయం పెరగడమే కాకుండా ప్రపంచ మార్కెట్లో నాణ్యమైన కూరగాయల సరఫరాకు దోహదం చేస్తాయి" అని అన్నారు. కామలస్ 150 మి.లీ. మరియు 300 మి.లీ. ప్యాక్‌లలో లభ్యం కానుంది.




# విస్టా ఫుడ్స్ సహకారం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల వితరణ

– కృతజ్ఞతలు తెలిపిన తాలూకా సిఐ కళా వెంకటరమణ

**మదనపల్లె, మేజర్‌న్యూస్ :** బెంగళూరు రోడ్డులోని విస్టా ప్రాసెస్డ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో మదనపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తాలుకా పోలీసులకు సుమారు రెండు లక్షలు విలువైన ఆటోమేటెడ్ నేమ్ ప్లేట్ రికగ్నైజ్డ్ సీసీ కెమెరాలను వితరణ చేశారు. గురువారం మదనపల్లి లయిన్స్ క్లబ్ ఐ ఆసుపత్రి నందు అధ్యక్షుడు వరుణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఐ ఆసుపత్రి చైర్మన్ బోడిపాటి భాస్కర్ నాయుడు, విస్టా డైరెక్టర్ వేణు గోపాల్ రెడ్డి, సిఐ కళా వెంకట రమణ, లయిన్స్ క్లబ్ కోశాధికారి కెఎస్ఎన్ ప్రసాద్, పీఆర్ఓ గౌతమ్ రెడ్డి, జడ్.సి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, మార్పురి మహేష్, డాక్టర్ నివేదిత, వెంకటేష్, జ్ఞానోదయ కరస్పాండెంట్ కామకోటి ప్రసాద రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండు ఏ.ఎన్.పీ.ఆర్.సి.సి కెమెరాలను సిఐకి అందజేశారు. ఈ సందర్భంగా వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సిఐ తమ కంపెనీని సంప్రదించి, సిసి కెమెరాలు అందించాలని కోరిన విషయాన్ని యాజమాన్యంతో చర్చించి, సామాజిక బాధ్యతగా తాము వీటిని పోలీస్ డిపార్ట్మెంటుకు అందజేయడం జరిగిందని స్పష్టం చేశారు. సిఐ కళా వెంకటరమణ మాట్లాడుతూ తాము విస్టా కంపెనీని సంప్రదించిన వెంటనే నేర పరిశోదలో వాహనాలు నెంబర్ ప్లేట్స్, వాహనం ఇమేజీని గుర్తించడానికి దోహదపడే కెమెరాలు వితరణ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే లయన్స్ క్లబ్ సేవలను కొనియాడారు. అనంతరం లయన్స్ ఆసుపత్రి చైర్మన్ భాస్కర్ నాయుడు మాట్లాడుతూ తాము గత 20 ఏళ్లుగా 40 కిలోమీటర్లు పరిధిలో



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. కోరిన వెంటనే పోలీస్ శాఖకు కెమెరాలు అందజేసిన విస్టా ఫుడ్స్ యాజ మాన్యానికి అభినందనలు తెలిపారు. గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 29వ తేదిన బాష్యం పాఠశాలలో మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రకటించారు. పురప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. విస్టా ఫుడ్స్ చాలా సేవా కార్యక్రమాలకు సహకారం అందిస్తూ ఆదర్శంగా నిలిచారని కితాబునిచ్చారు.

# వినాయక ప్రతిమల ఏర్పాటుకు తనవంతు సహకారం

– టిడిపి నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త బైగారి కిషోర్ కుమార్ నాయుడు విరాళం

**మదనపల్లె రూరల్, మేజర్‌న్యూస్ :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణేషుడి ప్రతిమల ఏర్పాటుకు వేంపల్లి పంచాయతీకి చెందిన టిడిపి యువ నాయకుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త బైగారి కిషోర్ కుమార్ నాయుడు తనవంతు సహకారం అందించాడు. వేంపల్లి పంచాయతీలో వేంపల్లె, జంగాలపల్లి, కొనగంట్ల వారి పల్లి, వేపమాను, కొనగంటవారి పల్లి, బండగాడ పల్లెల్లో విగ్రహాల ఏర్పాటుకు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ఆయా పల్లెల్లో వినాయకుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ నాయుడు మాట్లాడుతూ పల్లెసీమల్లో పర్వదినాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకోవడం అనవాయితీ అన్నారు. ముఖ్యంగా వినాయక చవితి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారన్నారు. విగ్రహం ఏర్పాటు చేసినప్పటి





నుండి నిమజ్జనం చేసే వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. ఆ బొజ్జ గణపయ్య ఆశీస్సులతో పల్లెల్లో ప్రతి ఇంట ఆనందం వెల్లివిరియా లని ఆకాంక్షించారు. అదేవిధంగా వేంపల్లి పంచాయతీలో ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. వేంపల్లి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి పంచాయతీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బైగారి జయ, కన్నెమడుగుసోమశేఖర్‌నాయుడు, మేల శ్రీనివాసులు నాయుడు, మల్లెం ప్రకాష్ నాయుడు, కన్నెమడుగు, పసలరేవంత్, పాసలనరేష్, తరుణ్, నరసింహులు, మనోజ్, జంగాలపల్లి జనసేన నాయకులు, శేఖర, మోహన్, చిన్న తదిపరులు పాల్గొన్నారు

# అన్నదానం మహా పుణ్య కార్యక్రమం

ఏఎస్‌పి వెంకటాద్రి



**రాయచోటి రూరల్, మేజర్‌న్యూస్ :** అన్నదానం మహాపుణ్యకార్యక్రమం అని అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రిఅన్నారు. రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డు మార్గంలో ఎమ్మెస్సార్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుని ఆయన దర్శించుకున్నారు. వారికి కమిటీ నిర్వాహకులు తో పాటు టిడిపి నేత మడితాటి శ్రీనివాసులు రెడ్డి సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం మడితాటి శ్రీనివాసులు రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వినాయక చవితి నవరాత్రులను భక్తితో నిర్వహించుకోవడం చాలా సంతోషదాయకం అన్నారు. అదే విధంగా కుల మతాలకతీతంగా, ఐకమత్యంగా సోదరభావంతో ఎటువంటి ఘటనలకు తావులేకుండా పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అన్నదానం ఏర్పాటు చేసిన మడితాటి శ్రీనివాసులు రెడ్డి వారి కుటుంబసభ్యులకువిఘ్నేశ్వరునిచల్లనిదీవెనలతో ఆయురా రోగ్యాలు, అష్టైశ్వ ర్యాలుసాధించాలనివారుఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు జంగం రెడ్డి, సురేష్ రెడ్డి, చరణ్ రెడ్డి, మహమ్మద్, సోమారపు నాగార్జునచారి, రంజిత్ రాయల్, రామలింగ రెడ్డి, నాని, ఖాదర్ వలి తదితరులు పాల్గొన్నారు.

# మల్లయ్య అభివృద్ధికి తోడ్పడండి

దేవాదాయ శాఖ కమిషనర్ పి విశ్వనాథ్



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మల్లయ్య కొండపై వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా రాబోయే నూతన ఆలయ కమిటీ తోబాటు ప్రతి ఒక్కరు సహకరించాలని దేవాదాయ శాఖ కమిషనర్ పి విశ్వనాథ్ సూచించారు. గురువారం ఆయన మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి కొండకు వస్తున్న భక్తుల సౌకర్యాలు, జరుగుతున్న అభివృద్ధి పనులపై ఈవో మునిరాజా, రికార్డ్ అసిస్టెంట్ కొండ కిట్టలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేస్తూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని సూచించారు. అనంతరం మల్లయ్య కొండ నూతన ఆలయ కమిటీ చైర్మన్ గిరి కోసం ముగ్గురు విడివిడిగా కమిషనర్ కు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన దరఖాస్తులు పరిశీలన అనంతరం ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ శాఖ నియమ నిబంధనలకు అనుగుణంగా నూతన ఆలయ కమిటీ చైర్మన్, సభ్యుల ఎంపిక త్వరలో జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# త్వరగా గృహాలు పూర్తి చేయాలి : ఎంపీడీవో జయశ్రీ

**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం అనంతంపల్లి, దలవాయి పల్లి లేఔట్స్ నందు జరుగుతున్న గృహ నిర్మాణ లబ్ధిదారులతో ఎంపీడీవో జయశ్రీసమావేశమయ్యారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేందుకు లబ్ధిదారులంతా ముందుకు వచ్చి గృహాలను త్వరగా పూర్తి చేయాలని ఆమె సూచించారు. త్వరలోజరగబోయేగృహప్రవేశాలకుసిద్ధంగాఉండాలని, లేఅవుట్ లో నీటి, రహదారి, విద్యుత్ వంటి సౌకర్యాలపై ఎలాంటి సమస్యలు ఉన్నా తనదృష్టికితీసుకురావాలనితెలిపారు. కార్యక్రమంలోహౌసింగ్ఏఈ విజయ్‌కుమార్, ఈవోపీఆర్‌డీ ముత్తయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఆనంద్ పాల్గొన్నారు.




# గ్రామంలో గ్రామ సింహాల స్వైర విహారం



### కుక్కల బెడదతో హడలెత్తిపోతున్న ప్రజలు

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలి గ్రామంలో రోజురోజుకు గ్రామ సింహాల స్వైర విహారం ఎక్కువ కావడంతో ప్రజలు రోడ్డుపైకి పిల్లలను పంపించాలన్న భయభ్రాంతులకు గురవుతున్నారు. గురువారం, తెల్లవారుజామున నుండే ఒకవైపు తొలకరి చినుకులు తెల్లారే తలకే వీధి కుక్కల బెడద పిల్లలను భయభ్రాంతులను చేస్తుంది. ఇటు మధ్య చిట్వేలి మండలంలో కుక్కకాటుకు ఇబ్బంది పడ్డ పసిబిడ్డలు అది మరువక ముందే మరింత కుక్కల బెడద ఎక్కువ కావడంతో ఏమి చేయాలో ఎవరికి చెప్పాలన్న ఆలోచనలో ప్రజలు పడ్డారు. గ్రామపంచాయతీ ద్వారా గత కొన్ని నెలల క్రితం కుక్కలను తరలించారు తరలించిన పది రోజులకే గ్రామంలో కుక్కలు దర్శనమిచ్చాయి. కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్న సామెత నిజమవుతుందని గ్రామ ప్రజలు చెబుతున్నారు. రాబో వర్షాకాలంలో గ్రామ సింహాలు ఇలాగే ఉంటే వాటి కాటు వలన పసిబిడ్డలను కాపాడుకునే పనిలో పెద్దలు వారి పనులు మానుకొని పిల్లల పక్కన నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని చిట్వేలి గ్రామ ప్రజలు వాపోతున్నారు. కుక్కలను పట్టి దూర ప్రాంతాలలో వదిలిపెడితే తప్ప చుట్టుపక్కల ఎక్కడ వదిలిపెట్టిన తక్కువని మల్ల గ్రామానికి చేరుకుంటున్నాయని ఈ బెడద నుండి ఉన్నత స్థాయి అధికారులు కాపాడాలని చిట్వేలి గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

## భాకరాపేటలో పూజలందుకున్న గణనాథుడు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో రామాలయం వీధిలో కొలువుదీరిన గణనాధునికి విశేష పూజలు జరిగాయి విగ్రహ మండపాన్ని కమిటీ సభ్యులు అత్యంత సుందరంగా అలంకరించారు భారీ వినాయక ప్రతిమను బుధవారం ఉదయం అర్చకులు పూజలు నిర్వహించారు, చిన్నారులు మహిళలు పెద్దలు, పిల్లలు, మండపం వద్ద సందడి చేశారు అనంతరం వచ్చిన భక్తులు స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు అనంతరం వచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు

## సర్వే నెంబర్ 239లో ప్రవేశిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

### – తాహసిల్దార్ బావాజాన్ హెచ్చరిక

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కొరకు కేటాయించిన 239 సర్వే నెంబరులో అక్రమంగా కొంతమంది బడాబాబులు భూ కబ్జాకు యత్నిస్తున్నారని తహసీల్దారుకు పలువురు జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై బి.కొత్తకోట తహసిల్దార్ బావాజాన్ ను సంప్రదిస్తే 239 సర్వేనెంబర్‌పూర్తిగా ప్రభుత్వ భూమి అని,దీనిలో జర్నలిస్టులకు ఇంటిపట్టాలు మంజూరు చేయడం జరిగిందని,గతంలో ఈ సర్వే నెంబరుపై కొందరు అక్రమంగా ఆన్లైన్లో నమోదు చేసుకున్నారని,వాటిపై పూర్తిస్థాయిలో నివేదికను పొందుపరిచిఉన్నతాధికారులకుసమర్పించడం జరిగిందని తెలిపారు. ఉన్నతాధికారులనుండి తగు ఉత్తర్వులు వెలువడకముందు సర్వే నెంబర్ 239 ఇతర ప్రభుత్వభూములయందుఎవరైనాఅక్రమంగాప్రవేశిస్తేక్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.తహసిల్దార్ ఆదేశాల మేరకు గురువారం ఆర్.ఐవీరాంజనేయులువీఆర్వోశ్రీరాములుసర్వేనెంబర్239ని పరిశీలించారు.



# మిట్స్ యూనివర్సిటీలో కమ్యూనికేషన్ సిస్టంపై అవగాహన సదస్సు






### హాజరైన ప్రముఖ శాస్త్రవేత్త దండూరి కోటిరెడ్డి

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్)లో బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు కమ్యూనికేషన్ సిస్టంపై అవగహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మిట్స్ పూర్వ విద్యార్థి మరియు భారత ప్రభుత్వంలోని ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మీటీ)లోని సొసైటీ ఫర్ అప్లైడ్ మైక్రోవేవ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ అండ్ రీసెర్చ్ (సమీర్)లో శాస్త్రవేత్త దండూరి కోటిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనికేషన్ రంగంలో విద్యార్థులు యొక్క పాత్ర మరియు ఆ రంగంలో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. కమ్యూనికేషన్ వ్యవస్థ సమాచారాన్ని ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి పంపేందుకు ఉపయోగించే పరికరాలు మరియు నెట్‌వర్క్‌ల సముదాయమని,టెలికమ్యూనికేషన్,ప్రసార వ్యవస్థలు,ఉపగ్రహాలు,రిలే స్టేషన్లు,డేటా టెర్మినల్ పరికరాలు వంటివి దీనిలో భాగమన్నారు. సమాచారాన్ని అర్థవంతమైన రూపంలో పంపడం, స్వీకరించడం,విశ్లేషించడం మరియు ఇతరులతో పంచుకోవడమే దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. భారతదేశంలోని సెమీకండక్టర్ పర్యావరణ వ్యవస్థలో వేగవంతమైన పురోగతిని మరియు వీఎల్ఎస్ఐ (వెరీ లార్జ్–స్కేల్ ఇంటిగ్రేషన్) రంగంలో ఇంజనీర్లకు ఉద్భవిస్తున్న అవకాశాలు ఉన్నాయన్నారు.సెమీకండక్టర్ మిషన్ వంటి భారత ప్రభుత్వ చొరవలు డిజైన్,ఫ్యాబ్రికేషన్ మరియు పరిశోధన కోసం ఒక బలమైన పర్యావరణ వ్యవస్థను ఎలా సృష్టిస్తున్నాయో,యువ ఇంజనీర్లకు అపారమైన కెరీర్ అవకాశాలను ఎలా తెరుస్తున్నాయో రిసోర్స్ పర్సన్ విద్యార్థులకు వివరించారు. వివిఎల్ఎస్ఐ డిజైన్,డిజిటల్ ఎలక్ట్రానిక్స్ మరియు చిప్ తయారీ సాంకేతికతలలో బలమైన పునాదులు నిర్మించుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ రంగాలు భారతదేశంలో తదుపరి సాంకేతిక వృద్ధికిదారితీస్తాయని,ప్రపంచ పరిశ్రమ డిమాండ్లు, నైపుణ్య అభివృద్ధి అత్యంత పోటీతత్వ రంగంలో విద్యార్థులు రాణించాలని ఆయన అన్నారు.మన దేశంలోసెమీకండక్టర్‌విప్లవానికి దోహదపడటానికి అధునాతనసాంకేతికతలలో ప్రపంచ నాయకుడిగా ఎదగాలనే దేశం యొక్క దార్శనికతలో భాగం కావడానికి ఔత్సాహిక ఇంజనీర్లకు ఇది ఒక మంచి అవకాశమన్నారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్ట్ అయిన 6జి టెరాహెర్ట్జ్ టెస్ట్‌బెడ్ అభివృద్ధిలో అత్యాధునిక పరిశోధనలు జరుగుతున్నాయని,వీటిపై దృష్టి పెట్టాలని ఆయన న్నారు. ఈ కార్యక్రమంలో గణిత విభాగాధిపతి డాక్టర్ రమేష్ రెడ్డి,ఫిజిక్స్ విభాగాధిపతి డాక్టర్ చంద్ర శేఖర్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గొప్పతనం

### – మతసామరస్యంలో ప్రపంచ దేశాలకు భారతీయులు ఆదర్శం – వినాయక చవితి పర్వదినాన వేంపల్లి అష్రఫ్ వ్యాఖ్యలు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గొప్పతనమని అఖిల భారతీయ గోరక్ష మహాసంఘ్ ఏపీ అధ్యక్షులు వేంపల్లి అష్రఫ్ పేర్కొన్నారు.మదనపల్లె,తంబళ్లపల్లె నియోజకవర్గాల్లోని ప్రజలందరికీ వేంపల్లి అష్రఫ్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ భారతదేశం సర్వమత సమ్మేళనమని,అన్నిమతాల వారి సాంప్రదాయాలను గౌరవించడం మన ఆనవాయితీ అన్నారు.అన్ని పర్వదినాలను హిందూ,ముస్లింలు ఐకమత్యంతో జరుపుకోవడం ద్వారా మత సామరస్యంలో ప్రపంచ దేశాలకు భారతీయులు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రజలు,రైతులు,మహిళలు ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని,ఆ దేవదేవుడి కృపా కటాక్షాలు అందరికీ లభించాలని ఆకాంక్షించారు. అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వినాయకుడిని భక్తితో పూజిస్తే తలపెట్టిన ఏ కార్యంలో అయినా ఆటంకాలు, ఇబ్బం దులు లేకుండా విజయం సాధిస్తారనే నమ్మకమన్నారు.అందుకే గణేష్ చతుర్ధి పండుగ రోజు విఘ్నహర్త అయిన వినాయకుడి పూజ ఘనంగా జరుపుకుంటామన్నారు.ప్రతి ఏడాది వినాయకుడిని ఘనంగా పూజించడం, ఊరేగించడం,నిమజ్జనం చేయడం చేస్తుంటారని ఆయన గుర్తు చేశారు.ఈ ఏడాది మంచి పంటలు పండాలని రైతు సంతోషంగా ఉంటే సగం రాజ్యం చల్లగా ఉంటుందని వెల్లడించారు.ఆ గణనాధుని ఆశీస్సులతో వర్షాలు బాగా కురవాలని,పంటలు సమృద్ధిగా పండాలని తద్వారా ప్రతి ఇంట సంతోషాలు నిండాలని కోరుకున్నారు.

# ఏఆర్ మొబైల్స్ వారి ఆకర్షణీయమైన పండుగ ఆఫర్లు

### – ప్రతి మొబైల్ కొనుగోలుపైన ఖచ్చితమైన బహుమతి – దుకాణ యజమాని నూర్ అజాం వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఏ.ఆర్ మొబైల్స్ నందు వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆకర్షణీయమైన ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని దుకాణ యజమాని నూర్ అజాం పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు,ఏ.ఆర్.మొబైల్స్ కస్టమర్లకి ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు. మా దుకాణం నందు 365 రోజుల పొదవునాఆఫర్లు అందుబాటులో ఉంటాయన్నారు. మొబైల్ కొన్న వినియోగదారులకు ఖచ్చితమైన బహుమతినిఅందజేస్తున్నామన్నారు.మరీ ముఖ్యంగా వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని 30 వేలు,ఆపై విలువ కలిగిన మొబైల్ ఫోన్లు కొనుగోలుచేసినవారికి20బహుమతులు అందజేస్తున్నామన్నారు. దసరా పండుగ వరకు ఈ ప్రత్యేక ఆఫర్ ఉంటుందన్నారు.అన్ని కంపెనీల మొబైల్ ఫోన్లు కలిగి ఉండడం మా ప్రత్యేకత అన్నారు. మొబైల్‌కొనుగోలుచేయాలనేకస్టమర్లు మా దుకాణంలో నచ్చిన మొబైల్ ఫోన్ కొని, బహుమతితో తిరిగి వెళ్లాలన్నారు.అదేవిధంగా మా దుకాణం నందు మొబైల్ ఫోన్ల సర్వీసింగ్ సైతం అందుబాటులోఉందన్నారు.ఈఅవకాశాన్ని నియోజక వర్గం ప్రజలుసద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు.అదేవిధంగా గణనాధుడి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగాకురిసి,పంటలుబాగాపండి రైతులు, ప్రజలుసుఖసంతోషాలతోజీవించాలని ఆకాంక్షించారు.



# అత్యంత వైభవంగా వినాయక చవితి వేడుకలు

– పాల్గొన్న కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,పసుపులేటి శశికుమార్



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : కురవంక పంచాయతీ,చిప్పిలి నందు వినాయక చవితి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆయన కుమారుడు పసుపులేటి శశి కుమార్ (చార్టెడ్ అకౌంటెంట్,బెంగళూరు) హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.పలు ప్రాంతాల్లో వినాయక ప్రతిమలు ఏర్పాటుకు పసుపులేటి చలపతి విరాళాలు అందజేశారు.ఆయా ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు విగ్రహాల వద్దకు వెళ్లి యువతతో కలిసి ఆయన సందడి చేశారు.ఈ సందర్భంగా గురువారం పసుపులేటి చలపతి మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని హిందువులు ఎంతో ఘనంగా జరుపుకుంటార న్నారు.మండపాలలో వినాయకుడి బొమ్మలను ఏర్పాటు చేసి నిమజ్జనం వరకు ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు.నిమజ్జనం రోజున ప్రసాదం,అన్నవితరణ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మేళతాళాల మధ్య ఊరేగింపుగా నిమజ్జనం నిర్వహిస్తారన్నారు.ఈ నిమజ్జనంలో కుల,మతాలకు అతీతంగా పాల్గొని మతసామర స్యాన్ని చాటడం విశేషమన్నారు.ఆ విఘ్నేశ్వరుడి దయవల్ల ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు .పర్వ దినాలనిర్వహణకుతనవంతు సహాయ, సహకా రాలు అందిస్తానని ఆయన స్పష్టం చేశారు.



# బ్రాహ్మణ సంఘ గణేష్ నిమర్జనం కార్యక్రమం

**పీలేరు మేజర్‌న్యూస్ :** ప్రతి ఏడాది ఆనవా యితీ గా సాగే పీలేరు బ్రాహ్మణ సామూహిక గణేష్ నిమజ్జన కార్యక్రమం శివరామపురం నందు గల శ్రీ భ్రమరాంబా సమేత శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం వద్దగల గార్గేయ నది ఒడ్డున అత్యంత ఉత్సాహంగా ఆనందోత్సవాలతో నిమర్జనోత్సవం జరిగినది. గార్గేయ నది ఒడ్డున వినాయక విగ్రహాలను ఉంచి వేద పండితులు అందరూ షోడశ గౌరీ దేవి పూజ, గణపతి పూజ గావించి హారతులు సమర్పించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో గౌరీదేవి, గణేశుడి పై భక్తి గీతాలను ఆలపించారు. సంఘఉపాధక్షులు తెనాలి రామసుబ్రహ్మణ్యం, మాట్లాడుతూ షోడశ గౌరీ దేవి పూజ అంటే 16 ఉపచారాలతో చేసే పూజ అని, ఈ పూజను వివాహిత స్త్రీలు సంతోషకరమైన వైవాహిత జీవితం కోసం, అవివాహిత స్త్రీలు మంచి భర్త కోసం చేసుకొనే పూజ అన్నారు. ఈ దినం తల్లి గౌరీదేవిని,కుమారుడువినాయకుడిని పూజిస్తాం



న్నారు. సంఘ కార్యదర్శి ఉధ్యా ఫణీంద్ర శర్మ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టితో చేసినవిగ్రహాలను ఉపయోగించాలన్నారు. హిందూ సంప్రదాయం ప్రకారం గణేషుడి విగ్రహాలను ప్రవహించే నీటిలో గానీ, కాలువలు లేదా ఏదైనా చెరువులోనిమజ్జనంచేయడం శ్రేష్టమన్నారు. గణేష్ నిమర్జనం వేడుకల్లో చిన్నా, పెద్దా తేడా లేకుండా ఎంతోఉత్సాహంగాపాల్గొంటారోచెప్పాల్సిన అవస రం లేదన్నారు.ఈ కార్యక్రమం చివరగా బ్రాహ్మణ ముత్తైదువులందరూ పసుపు, కుంకుమలను, తాంబూలాదులు ఇచ్చిపుచ్చుకు న్నారు.బ్రాహ్మణ సంఘ సభ్యులు తెనాలి రామ సుబ్రహ్మణ్యం, ప్రభాకర్ రావు, కె.వెంకటేశ్వర్లు, మయూరినాథ్, విరూపాక్షంకాశీనాథ్,నరసింహమూర్తి, అప్పయ్య బట్ల శ్రీధర్,కృష్ణ ప్రసాద్,టీచర్ ప్రసాద్,చంద్రశేఖర్ స్వామి కరణం రామ్మూర్తి,సత్యనారాయణ రావు, ఆంజనేయ శర్మ, ఎ.సాయి, కొని దెన శివప్రసాద్ , జి శ్రీధర్, బాలాచార్,తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలలో విద్యుత్తు ప్రమాదలపై జాగ్రత్త

పోలీసుల సూచనలు తూచా తప్పకుండా పాటించాలి – ఎస్సై నరసింహారెడ్డి సూచన

**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండలంలో గణేష్ వినాయక చవితి ఉత్సవ సందర్భంగా ఎక్కడకూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని వీరబల్లి ఎస్ఐ నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా గణేష్ మండపాల దగ్గర నిర్వాహకులు విద్యుత్ వైర్ల కింద ట్రాన్స్ఫార్మర్లకు దగ్గరలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేయరాదని మండపాలలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలుతీసుకోవాల్సినఅవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. శిక్షణ పొందిన ఎలక్ట్రీషన్ ద్వారానే గణేష్ మండపాల లో విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని ఆయన సూచించారు. విద్యుత్ వైర్లు ఎక్కడ కూడా జనుప పైపులకు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడమే కాక వర్షాకాలం దృష్ట్యా వర్షాలు వస్తున్న సందర్భంలో వినాయక మండపాల దగ్గర అనేక జాగ్రత్తలు తీసు కోవాల్సిన అవశ్యకతఎంతైనాఉందనిఅన్నారు. గణేష్ ఉత్సవా లు పూర్తి అయ్యేవరకు మండలం కేంద్రంలో గ్రామాలలో గణేష్ మండపాల దగ్గర ఎలాంటి దొంగతనాలు జరగకుండా విగ్రహం దగ్గర రాత్రి వేళలో కాపలా ఉండాలని పూర్తి బాధ్యత గణేష్ ఉత్సవ కమిటీలు భాధ్యత వహించాలని ఆయన అన్నారు.అదేవిధంగాగణేష్ ఉత్సవాల సందర్భంగా పోలీసులు ఎప్పటికప్పుడు గణేష్ మండపాల దగ్గర ప్రతినిత్యం పెట్రోలింగ్ నిర్వహిస్తూ పటిష్టమైన నిఘా విభాగాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. శాంతి భద్రతలే ప్రధాన లక్ష్యంగా మండలం ప్రజలు ఈ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎక్కడ కూడా డీజే సౌండ్ బాక్సలను నిషేధించడం జరిగిందని డీజే సౌండ్ బాక్సులు ఉపయోగిస్తే చర్యలు హెచ్చరించారు. చట్టపరమైన శిక్షలు ఉంటాయని నిమజ్జనం రోజు కూడా ప్రతి ఒక్కరూ డీజే సౌండ్ బాక్స్ లను ఉపయోగించరాదని తెలిపారు. నిమజ్జనం రోజు కూడాప్రశాంతంగాహిందూసాంప్రదాయ ప్రకారం గా డ్యాన్సులు నృత్యాలు, వివిధ భక్తి గేయాలు, భక్తితో ఉత్సవాలు జరుపుకోవాలని ఎస్ఐ నరసింహారెడ్డి సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎక్కడ కూడా మద్యం సేవించి మండపాల దగ్గర నిమజ్జనం రోజు తాగిన మైకంలో వీరంగం చేస్తే సహించేది లేదని హెచ్చ



రించారు. దైవభక్తితో భక్తిశ్రద్ధల మధ్య ఈ ఉత్సవాలను జరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. యువత ముఖ్యంగా చెడు వ్యసనాలకు బానిస కాకుండా గణేష్ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ చిన్న తప్పు జరిగినా సంబంధిత గణేష్ ఉత్సవ కమిటీనిర్వాహకులుబాధ్యతవహించాలని అన్నారు. ముఖ్యంగా విద్యుత్ ప్రమాణాల పట్ల నిర్వాహకులు శ్రద్ధతో ముందుచూపుతో ఉండాలని అన్నారు. గణేష్ఉత్సవాల సందర్భంగా మండలం పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని అన్నారు.

# భాకరాపేట వినాయకుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



**సిద్ధవటం మేజర్ న్యూస్ :**
సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ భాకరాపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ రామాలయం వీధిలో 21వ వార్షికోత్సవం సందర్భంగా వినాయకుని మండ పం వద్ద భారీ అన్నదాన కార్యక్ర మం ఏర్పాటు చేయడమైనది కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయకుని మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమం జయప్రదం అయింది అని కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# ఒంటరి మహిళకు నిత్యవసర సరుకులు పంపిణీ



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు మహంకాళి సుబ్రహ్మణ్యం పుట్టిన రోజు సందర్బంగా భోలాశంకర్ సేవా సమితి అధ్వర్యంలో ఉంగరాల నగర్ నివాసి అయినా వలజాపేట రాజేశ్వరమ్మ నిరుపేదరాలు ఒంటరిమహిళ కు భోలాశంకరసేవా సమితి సభ్యుడు మహాకాళి సుబ్రహ్మణ్యం ద్వారా నిత్యావసర సరుకులు పంపిని చేసిన భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షుడు మండల నాగేంద్ర,రమేష్ముఖ్యఅతిథిబుడిగిశివయ్య,కమిటిసభ్యులుతన్నేరు ఆంజనేయులు,భూంపల్లినాగరాజ,కొప్పులశంకరయ్య,కొర్లగుంట శంకర, మం డలప్రశాంత్,ధినేష్కాసరిశంకర,వెంకటకృష్ణ,మహంకాళిమనోజ్ పాల్గొన్నారు.

# ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతి వైసీపీకి తీరని లోటు

ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతిపట్ల సంతాపం తెలిపి కుటుంభ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** ప్రజాసేవకుడు ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతి వైఎస్ఆర్ సీపీకి తీరని లోటని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెడ్డి అన్నారు. గురువారం సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామం ఆవులవాండ్లపల్లె లోని వారి నివాసంలో ఆవుల వేణుగోపాల్ రెడ్డి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపారు. వారి కుమారులు మాజీ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఆవుల హర్షవర్షన్ రెడ్డి లను పరామర్శించారు.ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ అవుల వేణుగోపాల్ రెడ్డి దేవపట్ల గ్రామానికి చేసిన సేవలు మరువ లేనివన్నారు. ప్రజానేతగా, ప్రజలందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ, విశేష ప్రజాభిమానం పొందిన ఆవుల వేణుగోపాల్ రెడ్డి మృతి బాధాకర మన్నారు.ఆవుల కుటుంబానికి తోడుగా ఉంటామన్నారు.






## బిజెపిని బలోపేతం చేద్దాం



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్** : తంబళ్లపల్లె మండలంలో బిజెపి ని బలోపేతం చేయడానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి చేయాలని బిజెపి నాయకుడు గోల్డెన్ వ్యాలీ రమణారెడ్డిపిలుపునిచ్చారు. బుధవారంఆయన తంబళ్లపల్లె బిజెపి నాయకులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో బిజెపి కార్యకర్తలు కూటమి ప్రభుత్వం చేపట్టినఅభివృద్ధిపనులనుప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పతిష్టతకు సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడురమణ,అసెంబ్లీకన్వీనర్శంకర్ రెడ్డి, మగ్గాలు లక్ష్మయ్య,మాజీఅధ్యక్షుడుభాస్కర్రెడ్డి,హరినాథ్ రెడ్డి,యుగంధర్, సుబ్బయ్య,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం

రాష్ట్ర టీడీపీ కార్య నిర్వహాక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్** : అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకుడు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి ,టిటిడి మాజీ పాలకవర్గ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. వినాయకుని వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం మధ్యాహ్నం రాయచోటీ పట్టణం గాలివీడు రోడ్డులోని సరస్వతినగర్ లో మనీషా,లక్ష్మి ల ఆహ్వానం మేరకు వారు ఏర్పాటు చేసిన పూజ మరియు అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతు వినాయకుని విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినంద నియమం అన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకొని సమజానికి ఉపయోగపడే మంచి పనులుచేయాలని సూచించారు.వినాయకునిఉత్సవకమిటీసభ్యులు ప్రసాద్ బాబుకి ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.



# వాడవాడలకొలువుతీరిన వినాయకుడు

– చిట్వేలి పట్టణంలో భారీ విగ్రహాల ఏర్పాట్లు – తొమ్మిది రోజులపాటు కంకర్యాలు అన్నదానాలు – ప్రతి ఇంటిలో కొలువు తీరిన వినాయకుడు



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** అంగరంగ వైభవంగా విఘ్నాలను తొలగించి జ్ఞాన ప్రసాదాన్ని అందించే బొజ్జ గణపయ్య వాడవాడలా కొలువు తీరాడు. మండల వ్యాప్తంగా ప్రతి పల్లెలోనూ ముఖ్యంగా గిరిజన కాలనీలోనూ ఆయన ప్రతిమలు కొలువు తీరాయి జై బోలో గణేష్ మహరాజ్కీ అంటూ నినాదాలు చేస్తూ ఆనందోత్సాహాల నడుమ వినాయక చవితి పూజలను ప్రారంభించారు. చిట్వేలి పట్టణంలోని సత్యమ్మ వీధి వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రాహ్మణ వీధిలో ఆంజనేయ స్వామి ఆలయం వెలుపల ఏర్పాటుచేసిన వినాయకుని మండపంలో స్వామివారు కొలువు తీరారు. ఆ వీధి ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారి పూజారి కార్యక్రమాలు నిర్వహించారు. గాజుల వీధి వద్ద ఏర్పాటు చేసిన భారీ వినాయకుడు వినాయక చవితి రోజున ఘన పూజలు అందుకున్నారు. వచ్చిన భక్తులకు ఆయా విగ్రహాల వద్ద స్వామి వారికి నైవేద్యం పెట్టి ఆ ప్రసాదా నీ అందరికీ పంచి పెట్టారు. ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటుచేసిన వినాయకుని మండపంలో ప్రత్యేక పూజారి కార్యక్రమాలు కొత్త బస్టాండ్ లోని ప్రజలు జరుపుకున్నారు. జై బోలో గణపతి పప్పా అంటూ నినాదాలు చేస్తూ భక్తిశ్రద్ధలతో వినాయక చవితిని జరుపుకున్నారు. ప్రతి ఇంటిలోనూ వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసి పూజా మందిరంలో అన్ని రకాల గణపతికి ఇష్టమైన వాటిని పెట్టి ఇంటిల్లిపాది పూజించారు. ముఖ్యంగా చిన్న పిల్లలు వారి పుస్తకాలను పలకలను స్వామివారి ముందు పెట్టి సరస్వతి గణపతి నమస్తుభ్యం అంటూ స్వామివారిని వేడుకున్నారు. మండల వ్యాప్తంగా మండపాల వద్ద ఎటువంటి వాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసులు గట్టి ఏర్పాటు చేశారు.



## అసాంఘిక కార్యకలాపాలు,నేరాలపై ఉక్కుపాదం మోపండి

– మదనపల్లి డీఎస్పీ మహేంద్ర సూచనలు



**పెద్దమండ్యం,మేజర్న్యూస్** : అసాంఘిక కార్యకలాపాలు,నేరాలపై ఉక్కుపాదం మోపాలని మదనపల్లి డీఎస్పీ మహేంద్ర సూచించారు. గురువారం ఆయన పెద్దమండ్యం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా శిక్షించాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో తరచూ పర్యటించి గొడవలు లేకుండా చూడాలన్నారు. పోలీస్ స్టేషనుకు వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్నారు. అనంతరం ములకలచెరువు సీఐ వెంకటేశ్వర్లు,ఎస్.ఐ వెంకటేశ్వర్లతో కలిసి మండలంలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలను ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా ఉత్సవ కమిటీలకు పలు సూచనలు అందజేశారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా,ఎక్కువ శబ్దం లేకుండా పూజలు నిర్వహించుకోవాలన్నారు. నిమజ్జనం జరిపే రోజుల్లో పోలీసులు చెప్పిన మార్గంలో వెళ్లాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వినాయకుని నిమజ్జన పనులను పరిశీలించిన అధికారులు



**సిద్ధవటం మేజర్న్యూస్** : వినాయక చవితి పండుగ సందర్భంగా సిద్ధవటం, ఒంటిమిట్ట, చిన్న చౌక్, బద్వేల్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన విగ్రహాలను సిద్ధవటం హై లెవెల్ వంతెన వద్ద నిమజ్జనం చేసే విధంగా అధికారులు తగు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగామండలతాసిల్దార్ఆకుల తిరుమల బాబు మండల ఎస్సై మహమ్మద్ రఫీ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో భాగంగా సిద్ధవటంమండలంలో110వినాయకుని విగ్రహాలు ఏర్పాటు కు అనుమతులు ఇచ్చామని శుక్ర, శని, ఆది, సోమ, మంగ్ల, 5 రోజులు నిమజ్జన కార్యక్రమానికి తగు ఏర్పాటు చేశామని వినాయకుని నిమజ్జనానికి,2 భారీ క్రేన్లు, జెసిబి యంత్రాలు, సహాయంతో నిమజ్జన కార్యక్రమానికి ఏర్పాటు చేశామని మండల అధికారుల సమిష్టి కృషితో పనులుజరుగుతున్నాయని భాకరాపేట మాధవరం, ఒంటిమిట్టకడపనుండివచ్చేవినాయకుని విగ్రహాలను మూలపల్లె క్రాస్ రోడ్ వద్ద, వాహనాలు నిలుపుదల చేసి వివరాలు సేకరించిన తర్వాత నిమజ్జనానికి పంపిస్తామన్నారు బద్వేల్ వైపు నుండి వచ్చేవినాయకుని విగ్రహాలను, బీసీ బాలికల హాస్టల్ వద్ద నిలుపుదల చేసి పూర్తి సమాచారం వివరాలు సేకరించి నిమజ్జనానికి పంపిస్తామని రాత్రి వేళలో నిమజ్జనం జరిగే విధంగా విద్యుత్ సౌకర్యంఏర్పాట్లుచేశామనిపిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్బి డిఈ, షేక్ షావలి, , నాగేశ్వరావు యువోపిఆర్డి, మెహతాబ్ యాస్మిన్, విద్యుత్ అధికారులు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు



# 33వ వార్డులో కన్నులపండుగలా వినాయక చవితి వేడుకలు

– ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా – ఘనస్వాగతం పలికిన రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),రెడ్డి కేశవ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని నీరుగట్టువారి పల్లి 33వ వార్డు నందు బుధవారం రాత్రి వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. రామిశెట్టి కృష్ణ (కమలామర్రి) కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజం ్యయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకి రామిశెట్టి కృష్ణ,రామిశెట్టి రెడ్డి కేశవ,రామిశెట్టి రెడ్డిశేఖరలు అపూర్వ స్వాగతం పలికి,శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలు మదనపల్లి నియోజకవర్గంలో ఎంతో ఘనంగా నిర్వహించు కోవడం జరిగిందన్నారు. పట్టణం గ్రామీణ ప్రాంతాలలో విగ్రహాల ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారన్నారు. రామిశెట్టి కృష్ణ సహకా రంతో స్థానికులు ఏర్పాటు చేసిన గణపయ్య విగ్రహం ఎంతగానో ఆకట్టుకుంటుందన్నారు. హిందూ, ముస్లింలు కలిసికట్టుగా పర్వదినాలు జరుపుకోవడం ద్వారా మదనపల్లి పట్టణంలో మతసామరస్యం వెల్లివిరుస్తోందన్నారు. అనంతరం రామిశెట్టి కృష్ణ కుటుంబ సభ్యులతో కాసేపు ఎమ్మెల్యే ముచ్చటిం చారు. ఈ కార్యక్రమంలో గణేష్,సురేష్,నాగిరెడ్డి,రామచంద్ర,రెడ్డి శేఖర్,రామ్మూర్తి,శంకర తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సంస్కరణలతో ప్రజల సొమ్మును అదానికి దోచుపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

ప్రజలకు పెనుబారాలు ఆదానికి ఆదాయ మార్గాలా – సంస్కరణ వెంటనే ఉపసంహరించుకోవాలి

నాటి బషీర్బాగ్ ఉద్యమ స్ఫూర్తితో మరో విద్యుత్ ఉద్యమం తప్పదు – సిపిఐ సిపిఎం డిమాండ్



**రాజంపేట, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2000 సంవత్సరం ఆగస్టు 28న ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు గతంలోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉంటూ విద్యుత్ సంస్కరణలు తీసుకొని వస్తే అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చలో అసెంబ్లీ కార్యక్రమానికి కమ్యూనిస్టు పార్టీ పిలుపు ఇవ్వడంతో లక్ష మందికి పైగా విద్యుత్ పోరాటంలో పాల్గొని రామకృష్ణ విష్ణువర్ధన్ బాలస్వామి లు పోలీసుల తూటాలకు అసువులు బాసిన అమర వీరులకు గురువారం రాజంపేట బైపాస్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ సిపిఎం పార్టీలు వారికి నివాళులర్పిస్తూ అదే ఉద్యమ స్ఫూర్తితో మరలా ప్రజలపై భారాలు విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్, సిపిఎం జిల్లా నాయకులు రవికుమార్ లు మాట్లాడుతూ విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ 2000 సంవత్సరం ఆగస్టు 28న ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వామపక్షాలు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమంలో శాంతి యుతంగా ర్యాలీ జరుగుతుండగా నాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విచక్షణారహితంగా గుర్రాలతో తొక్కించి లాఠీలతో కొట్టించి కాల్పులు జరిపి రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి లను బలి చేశారని. అనేకమంది వామపక్ష నాయకులు కార్యకర్తలు పోలీసు లాఠీలకు, గుర్రాల దాడులకు, తుపాకి దెబ్బలకు గాయాల పాలయ్యారన్నారు. నాటి పోరాట ఫలితంగా చంద్రబాబు ప్రభుత్వం కోల్పోయిందని ఆనాడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా సంస్కరణలు యధావిధిగా అమలు చేసిందన్నారు. మనిషికి నిత్యం అవసర మైన విద్యుత్ రంగాన్ని మరింత పటిష్టపరిచి, తక్కువ ధరలో ఉత్పత్తి చేసి, ప్రజలకు అందు బాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ బారాల ప్రభావం ప్రజలపై ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రజల జీవనాన్ని అతలాకుతలం చేస్తుందని జీవిత కాలంగా ఆందోళన సాగిస్తున్న పాలక ప్రభుత్వాలకు ఎన్నికల్లో మాత్రమే ఒక ప్రధాన అస్త్రంగా వాడుకొని అధికారంలోకి రాగానే వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి ప్రజలపై ఎడాపెడా చార్జీల మోత మోగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బాదుడే బాదుడు అనే పోరాటానికి నాయకత్వం వహించి అధికారంలోకి రాగానే మోదుడే మోదుడు అన్న చందంగా సర్చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలో, సర్దుబాటు చార్జీలు పేరుతో వినియోగం గోరంత, కరెంట్ బిల్లు కొండంత అన్న చందంగా విద్యుత్ ఛార్జీలు పెంచడమే కాకుండా విద్యుత్తు ఉత్పత్తి, పంపిణీ బాధ్యతలు నుండి పూర్తిగా తప్పుకొని అంబానీ, ఆదాని, షిరిడి సాయి లాంటి సంస్థలకు అధిక ధరకు ఒప్పందాలు చేసుకొని వాటి భారాన్ని కూడా ప్రజలపై రుద్దేందుకు సిద్ధం చేశారన్నారు. ఉన్న మీటర్లు పక్కనపెట్టి స్మార్ట్ మీటర్ల పేరుతో స్మార్ట్ దోపిడీకి శ్రీకారం చుట్టారన్నారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రభావం ప్రజలపై తీవ్రంగా ఉన్నదని ప్రజలెవరు పెంచిన విద్యుత్ ఛార్జీలు కట్టరాదని, స్మార్ట్‌మీటర్లు పగల గొట్టమనీ పిలుపు నిచ్చిన చంద్రబాబు, లోకేష్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో వేల కోట్ల రూపాయలు అదనపు చార్జీల పేరుతో గత ప్రభుత్వంలో చేపట్టిన సంస్కరణలు యధావిధిగా అమలు చేస్తూ ప్రజలను పట్టిపీడిస్తోం ద న్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ విద్యుత్తు ఉత్పత్తికి అవసరమైన వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ పాలక ప్రభుత్వాలు ఒక ప్రణాళికాబద్ధంగా కార్పొరేట్ కంపెనీల నుండిఆర్థిక ప్రయోజనాలు పొందేందుకు అడ్డగోలు విధానాలు రూపొందించి ప్రజలు మోయలేని భారం మోపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గడచిన 11 సంవత్సరాల మోడీ పాలనలో ప్రజల రక్త మాంసాలతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడమే కాకుండా ఆయా రాష్ట్రాలలో ప్రజల పరిస్థితికి అనుగుణంగా అమలుచేస్తున్న సేవా రంగాలపై విద్యుత్ సంస్కరణ బిల్లు 2020 పేరుతో విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించి, రాయితీలను రద్దుచేసి, ఉత్పత్తి పంపిణీ బాధ్యతలు నుండి పూర్తిగా తప్పుకొని ప్రైవేటు ఏజెన్సీలకు కట్టబెట్టే కుట్రలో బిజెపి పాలిత రాష్ట్రాలు అమలు చేయకపోయినా గత వైసిపి నేడు టిడిపి ప్రభుత్వాలు పోటీపడి అమలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజలకు పెనుబారంగా మారిన విద్యుత్ చార్జీల పెంపు, స్మార్ట్ మీటర్ల బిగింపు రద్దు చేసే వరకు బషీర్ బాగ్ కాల్పులలో అమరవీరుల స్ఫూర్తితో మరో బషీర్ బాగ్ లాంటి పోరాటానికి సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఈ సికిందర్ సిపిఐ సిపిఎం నాయకులు నాగేశ్వరావు, బాలాజీ రమణసుబ్రహ్మణ్యం,రమణ. రాముడు పెంచలయ్య రాఘవ, రామకృష్ణ లింగన్న రామాంజనేయులు దినేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట జిల్లా కేంద్రంగా సీఎం ఎన్నికల హామీ నెరవేర్చాలి: సిపిఎం నాయకులు

**రాజంపేట, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ఎన్నికల సందర్భంగా రాజంపేట నడిబొడ్డులో నిర్వహించిన బహిరంగ సభలో రాజంపేటను జిల్లా చేస్తామని, అన్నమయ్య ప్రాజెక్ట్ నుపునః నిర్మిస్తామని, మెడికల్ కాలేజీ మంజూరు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవికుమార్, పందికాళ్ళ మణి కోరారు. ఈసందర్భంగా స్థానిక బంగ్లా నందు విలేఖర్ల సమావేశంలో రవికుమార్, మణి మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకు పోవడం వల్ల వేలాది మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాల్లో భూగర్భజలాలు అడుగంటి తాగునీటికి కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. అన్నమయ్య ప్రాజెక్ట్ ను నిర్మించుకుంటే రానున్న రోజుల్లో పట్టణ ప్రజలు కూడా తాగునీటికి ఇబ్బందులు పడే దయనీయ పరిస్థితులు నెలకొంటాయన్నారు. అభివృద్ధివిషయానికివస్తేరాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందుతున్నా గత 15 ఏళ్లుగా రాజంపేటలో అభివృద్ధి అన్నది మచ్చుకైనా లేదన్నారు. రాజంపేట జిల్లా కేంద్రం అయితే రాజంపేట అభివృద్ధి చెందుతుందని జిల్లా అభివృద్ధి జరుగు తుందని ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారని తెలిపారు. అందువల్ల రాజంపేట జిల్లా కేంద్రం కావాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని వారు తెలిపారు. రాజంపేట డివిజన్, పార్లమెంట్ కేంద్రం



అయినందున రాజంపేటకు మెడికల్ కళాశాల మంజూరు చేయాలని తెలిపారు. రాజంపేట ప్రాంతంలో పేదరికం ఎక్కువగా ఉన్నందున మెడికల్ కళాశాల ఏర్పాటు అయితే ముఖ్యంగా ఇక్కడి పేద విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. అభివృద్ధిలో వెనకపడి ఉన్న రాజంపేట అభివృద్ధి పథంలో ముందుకు పోవాలి అంటే ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని రవికుమార్, మణి, ముఖ్యమంత్రి చంద్రబాబుని కోరారు. ఈ సమావేశంలో పార్టీ శాఖ కార్యదర్శి మల్లారపు కృష్ణయ్య, ప్రసాద్ రావు, రమణయ్య, సుబ్బయ్య, విజయ్ తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శివాజీ నగర్ వినాయక స్వామి విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమం



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రంలోని శివాజీ నగర్ నందు వెలిసిన వారసిద్ధి వినాయక స్వామి విగ్రహం వద్ద గురువారం మధ్యాహ్నం బత్తల సాంబశివ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి శివాజీ నగర్ వినాయక స్వామి భక్తులే కాకుండా చుట్టుపక్కల ఉన్న వినాయక స్వామి భక్తులు పాల్గొని అన్నప్రసాద వితరణను స్వీకరించారు. శివాజీ నగర్ వినాయక స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక స్వామి విగ్రహం దగ్గర మధ్యాహ్నం సాయంకాలం సమయంలో అన్నదాన కార్యక్రమం జరుగుతూనే ఉందని ఈసారికూడాఐదురోజులుపాటు మధ్యాహ్నం సమయములో సాయంకాలం సమయంలోఅన్నప్రసాదంవితరణజరుగుతుందనిఈ అన్నదాన కార్యక్రమానికిమండల నలుమూల నుండి ప్రజలు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించి వరసిద్ధివినాయకస్వామిఆశీస్సులనుపొందాలనితెలియజేశారు. ఈ కార్యక్రమం శివాజీ నగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తాదులు, పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్రగాయాలు

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. 108 సిబ్బందికథనంమేరకువివరాలుఇలాఉన్నాయి. మండలంలోని రామనాయుని కోట చెందిన చౌడప్ప తన మోటార్ సైకిల్ లో కొండకింద రైల్వే గేట్ నుంచి జాతీయ రహదారిపైకి వచ్చాడు. ఈ క్రమంలో ములకలచెరువు నుంచి వేపూరికోటకువెళుతున్న ద్విచక్ర వాహనం,మోటార్ సైకిల్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో చౌడప్పతో పాటు మరో ఇద్దరు బాలికలు శైలజ, మమతలు తీవ్రంగా గాయపడ్డారు. 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైనవైద్యంకోసం మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు.



# వెలుగు ప్రత్యేక పాఠశాలలో వైభవంగా వినాయక చవితి పండుగ

– హాజరైన వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మీ

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాలలో వినాయక చవితి పండుగ వైభవంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గణేశుడు ప్రతిమను ఏర్పాటు చేసుకొని వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది వెలుగు పాఠశాలలో వినాయక చవితి వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. అదేవిధంగా ఈ ఏడాది పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగిం దన్నారు. అనంతరం కన్వీనర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలు,నిష్టతో జరుపు కోవాల న్నారు. అదేవిధంగా వినాయకుడి పుట్టుక, జీవిత చరిత్ర గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం వృద్ధులు,దివ్యాంగులైన చిన్నారులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



సూర్య
www.suryaa.com

# సీఎంఓ గ్రీవెన్స్ కు తప్పుడు సమాచారం ఇచ్చిన పీలేరు సిఐ

**పీలేరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ రేషన్ బియ్యాలు అక్రమ రవాణాలో పీలేరు సిఐ హస్తముందని సీఎమ్ఓ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తే అక్రమ కేసులా ప్రశ్నించిన సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సుధాకర్ పీలేరు అంబేద్కర్ విగ్రహం ముందు విలేకరుల సమావేశంలో టిఎల్ వెంకటేష్ మాట్లాడుతూ మే 11వ తారీఖున అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యాల్ని పీలేరు పోలీసులు పట్టుకున్నది వాస్తవం కాదా అదే రోజు రాత్రి ఎటువంటి కేసు నమోదు చేయకుండా రెవిన్యూ అధికారులకు తెలియజేయకుండా వదిలేసింది వాస్తవం కాదా!ఎందుకు వదిలేశారు అని ప్రశ్నించిన సిపిఐ నాయకుడు టీఎల్ వెంకటేష్ పై వ్యక్తిగత కక్ష పెట్టుకుని అతని ఇబ్బంది పెట్టాలని సీఐ ప్రయత్నించి అక్రమ కేసు పెట్టిన మాట వాస్తవం కాదా అని టిఎల్ వెంకటేష్ అన్నారు.రేషన్ బియ్యాల్ని పోలీస్ స్టేషన్ తీసుకు వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ ను రాత్రికి రాత్రి బదిలీ చేసింది వాస్తవం కాదా దీనిపైన సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ కు, మరియు పౌర సరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ కు, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు , సిపిఐ నాయకత్వంలో ఫిర్యాదు చేయడం జరిగింది స్పందించిన ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి నివేదిక పంపాలని జిల్లా అధికారులను ఆదేశించడంతో వారు ఎటువంటి విచారణ జరపకుండా విచారణ అధికారినే ఎవరైతే అక్రమాలకుపాల్పడ్డారనిఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ అధికారినే విచారణ అధికారిగా నియమిస్తే వాస్తవాలు ఏ విధంగా తారుమారు చేయకుండా ఉంటారని వారు




ప్రశ్నించారు అందులో భాగంగానే పొంతనలేని సమాధానాలు ఈ యొక్క సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఎమ్ఓ , గ్రీవెన్స్ కు సత్య దూరమైనటువంటి నివేదిక ఇవ్వడం జరిగిందని వారు అన్నారు.సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇచ్చిన రిపోర్ట్ లో టిఎల్ వెంకటేష్ అనే వ్యక్తి పోలీసులు విధులకు ఆటంకం కలిగిస్తూ ధరణి కుమార్ కేసులో ఆయనకు మద్దతిస్తూ నిరసన తెలియజేయడం వల్ల నేను కేసు నమోదు చేశానని నా మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సీఐ చెప్పుకోవడంలో అర్థం లేదన్నారు. నేను ఫిర్యాదు చేసింది జూన్ 9వ తారీఖున రేషన్ బియ్యం పట్టుకున్నది మే 1 వ తారీఖున నామీద కేసు పెట్టినది జూన్ 11న ఎవరు తప్పుడుఆరోపణలు చేస్తున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలని ఈ విషయం పైన నేనుగౌరవరాష్ట్రహైకోర్టునుఆశ్రయిస్తాననివారుతెలియజేశారు ఈ కార్యక్రమం లో సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి నరసింహులు, దాము పాల్గొన్నారు

# ఘనంగా హెల్పింగ్ మైండ్స్ అబూబక్కర్ సిద్దిక్ జన్మదిన వేడుకలు

### రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి - ఆనంద నిలయం,చైతన్య,కూరపర్తి ఆశ్రమాల్లో అన్నదానం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** నిరంతరం సమాజ సేవా కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేస్తున్న హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ జన్మదిన వేడుకలు గురువారం సందేశాత్మక సేవా కార్యక్రమాల మధ్య ఘనంగా జరిగాయి.ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని మస్జీద్,గుడి,చర్చి ప్రార్థన మందిరాలను సందర్శించి మొక్కలు నాటి రక్తదానం చేశారు.ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి పాల్గొన్నారు.హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ తోపాటు తమ సంస్థ బృందం రక్తదానం చేశారు.ఇప్పటికీ 47 సార్లు అబూబక్కర్ సిద్దిక్ రక్తదానం చేశారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక జి.ఆర్టి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రాం గణంలో పలు రకాల మొక్కలు నాటారు.అనంతరం దేవత నగర్ చైతన్య ఆశ్రమం,ధాత్రి ఆనంద నిలయం ,కూరపర్తి ఆశ్రమంలో అన్నదానం చేశారు.స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు అన్నార్తుల ఆకలి తీర్చడం కోసం ఫుడ్ బ్యాంకులో ఆహారం అందుబాటులో ఉంచారు.ఈ సందర్భంగా అబూ బక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాల మధ్య తన పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో ఆనందాన్నిస్తుందన్నారు.ఈ పుట్టినరోజు వేడుకల్లో జి.ఆర్.టి హైస్కూల్ జగన్మోహన్,యోగా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సతీష్,చైతన్య ఆశ్రమం జనరల్ సెక్రటరీ కవిత రాణి,ధాత్రి ఆనంద నిలయం నిర్వాహకురాలుడాక్టర్ స్వాతి చక్రపాణి,కూరపర్తి ఆశ్రమ నిర్వాహకులు పద్మనాభరెడ్డి,హెల్పింగ్ మైండ్స్ సభ్యులుఅబ్దుల్లా,ఫయాజ్,కమ్మల ఆనంద్, గంగాధర్,సమీర్,చరణ్అమీన్,నవీన్,దేవరాజ్ ఇమ్రాన్, సాంబ,ఆనంద్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# కోమటివానిచెరువు బఫర్ జోనులో జోరుగా అక్రమ నిర్మాణాలు

### - చర్యలు తీసుకోవాలంటూ కమీషనరుకు బీవైఎస్ వినతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణం నడిబొడ్డున ఉన్న కోమటివానిచెరువు బఫర్ జోన్ లో నిర్మించిన అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం మునిసిపల్ కమిషనర్ ప్రమీలను కలసి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పునీత్ మాట్లాడుతూ ఈ అక్రమ నిర్మాణాల వల్ల వ్యవసాయ భూములకు నీరు అందకుండా పోతోందని తెలిపారు.తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ అక్రమ కట్టడాల వల్ల వర్షాకాలంలో భారీ వర్షాలు కురిస్తే,నీటి ప్రవాహం లేక చెరువు పొంగి వరద ఏర్పడే పరిస్థితి ఉందన్నారు.తద్వారా చుట్టుపక్కల ప్రాంతాలకు ఆస్తి నష్టం,ప్రాణ నష్టం జరిగే పరిస్థితి లేకపోలేదన్నారు.బఫర్ జోన్ లోని నిర్మాణాల వలన మురుగునీరు భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నాయని వాపోయారు.అటువంటి భూగర్భ జలాల నుండి వచ్చే నీరు వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంద న్నారు. బఫర్ జోన్లో నిర్మించిన నిర్మాణాలలో క్వాలిటీ లేకపోతే భవిష్యత్తులో ఆ నిర్మాణాలు కూలి ప్రాణ నష్టం కలగవచ్చునన్నారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా,పర్యావరణానికి నష్టం కలిగించే విధంగా నిర్మాణాలు జరిగిన మునిసిపల్,ఇరిగేషన్ అధికారులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పర్యావరణం, ప్రజా ప్రయోజనాలపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన్ యువసేన నాయకులు నవీన్,శశి కుమార్,నిజాం బాషా,శ్రీనివాసులు,వినయ్ కుమార్,భాను ,ప్రకాష్, నాగేంద్ర,మణి బ్రహ్మ,విజయ్ కుమార్,సంతోష్,జగదీష్,హరికృష్ణ పాల్గొన్నారు..



# వినాయకుని దర్శించుకున్న టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ నర్సింహారెడ్డి కుటుంబం సభ్యులు

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం మాచుపల్లి గ్రామపంచా యతీ శాంతి నగర గ్రామంలోగురువారం సాయంత్రం విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# శాంతినగర్ గణనాథుని దర్శించుకున్న చమర్తి జగన్ రాజు

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** గురువారం శాంతినగర్ కు చెందిన వినాయక మండపం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శ్రీ గణనాథుని దర్శించుకుని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాలన్నీ తొలగి సుఖ సంతోషాలతో గడపాలని ఆయన ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వినాయక మండపం కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు భక్తులు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

